వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 16, ఆగష్టు , 2023 16 పేజీలు

భీమునిపాద జలపాతం వద్ద పెరిగిన సందర్శకుల రద్దీ



16లో..



# రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాల్గొన్న మంత్రులు, కలెక్టర్లు

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్ :

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సమాజంలో ఏపేద వర్గాన్ని మరిచినోకుండా ప్రతిఇంటికి, అన్నివర్గాలోనూ సంక్షేమా ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో అశువులు బాసిన అమరవీరుల పోరాట స్ఫూర్తిని, వారి త్యాగ నిరతిని స్మరిస్తూ ముందుకు సాగాలని, 76వసంతాలు పూర్తిచేసుకొని 77వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్వరాష్ట్రంలో సంక్షేమంతో దేశానికే గర్వకారణంగా నిలిచామని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు.



వివరాలు లోపలి పేజీల్లో

# వాడవాడలా తిరంగ ర్యాలీ

76 అడుగుల జాతీయ పతాకంతో వాడవాడలా తిరంగ ర్యాలీ

భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు

యువతలో స్ఫూర్తిని నింపిన దేశభక్తి

కార్పొరేటర్ అభినవ్ భాస్కర్



మధ్యపేజీలో...

# పక్కదోవ పడుతున్న ఇంటింటి సర్వే

నిర్లక్ష్యపు సర్వే వలన కలగానే మిగిలిపోనున్న పేదవారి సొంత ఇంటి కల

ఒకే చోట కూర్చొని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న చుంచుపల్లి పంచాయితీ కార్యదర్శి

నిర్లక్ష్యపు సర్వే వలన అర్హులు అయిన పేదవారికి నష్టం

ఒకే చోట కూర్చుని సర్వే చేయడం వలన అనర్హులు ఎంపిక అయ్యే అవకాశం ఎక్కువ



మంగపేటరూరల్ ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన గృహలక్ష్మి పథకం కింద పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇంటి స్థలాలు ఉన్నవారు ఇండ్లకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రకటన విడుదల చేయగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది సొంత ఇంటికల నెరవేర్చుకునేందుకు ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నారు.

2లో..

# పక్కదోవ పడుతున్న ఇంటింటి సర్వే



(మొదటి పేజీ తరువాయి..)

దరఖాస్తు చివరి తేదీ అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించి వారికి సొంత ఇల్లు ఉందా లేదా ఉంటే వారిది గుడిసె నా లేక రేకులా, పెంకుటిల్లా, స్లాబ్ దాబానా ..? అనేది సర్వేలో ధ్రువీకరించి గృహలక్ష్మి పథకం కింద అర్హులు అయిన వారిని ఎంపిక చేసి వారియొక్క పూర్తి సమాచారం ప్రభుత్వానికి అందించవలసి ఉండగా మంగపేట మండలం, రమణక్కపేట గ్రామంలో మాత్రం అందుకు విరుద్ధంగా సర్వే జరుగుతుంది. రమణక్కపేటలో దళిత కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న చుంచుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతి అర్జీ దారుని యొక్క ఇంటికి వెళ్లి వారి పూర్తి ఆధారాలు చూసి వారి యొక్క ఇంటి వివరాలు తానే స్వయంగా చూసి నిర్ధారణ చెయ్యవలసిన అవసరం ఉండగా తాను మాత్రం అలా చెయ్యకుండా కాలనీలో ఒక చోట కూర్చొని సర్వే నిర్వహిస్తున్నారు. ఇల్లా చెయ్యడం వలన ఎవరికీ ఏ రకమైన ఇల్లులు ఉన్నాయి. ఎవరు ఈ పథకం కింద ఇంటిని పొందేందుకు అర్హులు అనేది ఎలా నిర్ధారణ చేస్తారు..? అనేది అర్థం కాని విషయంగా మారింది. గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కొరకు ఇదివరకే స్లాబ్ ఇల్లు కలిగినవారు కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఇలా ఒక చోట కూర్చొని ఉండటం వలన సరైన నివేదిక ఎలా పంపించగలరు? వారు పంపే నివేదికలో ఇదివరకే స్లాబ్ ఇల్లు ఉన్నవారు ఎంపిక అయ్యి అసలు ఇల్లు లేని వారు ఎంపిక అవ్వకపోయే అవకాశాలు 100శాతానికి 99 శాతం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఈ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యపు సర్వే పనితీరు వలన ఇల్లు లేక గృహలక్ష్మి పథకం కింద ఇల్లు పొందేందుకు అర్హులుగా ఉన్న పేదవారు నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి ఉన్నత అధికారులు ఈ విషయంలో తగిన చొరవ తీసుకొని ఇంటింటి సర్వేని పారదర్శకంగా సర్వే జరిగేలా ఆదేశాలు ఇవ్వవలసిందిగా గ్రామప్రజలు కోరుతున్నారు. అలాగే నిర్లక్షపు సర్వే నిర్వహిస్తున్న చుంచుపల్లి కార్యదర్శిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

ప్రభుత్వ ఆదేశాల విరుద్ధంగా మండలంలోని రమణక్కపేట గ్రామంలో నిర్లక్ష్యంగా జరుగుతున్న సర్వేపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నానని గ్రామస్తులు కుప్పాల నరసింహారావు మండిపడ్డారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గృహలక్ష్మి పథకం కింద ఇల్లుకు అర్జీ పెట్టుకున్న దరఖాస్తు దారుని యొక్క ఇంటికి వెళ్లి పూర్తి ఆధారాలను పరిశీలించి వారి యొక్క ఇంటి యొక్క వివరాలను పొందుపరిచి నివేదికను ప్రభుత్వానికి అందించవలసి ఉండగా దళిత కాలనీలో సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యపు వ్యవహారంపై గ్రామస్తులు కుప్పాల నరసింహారావు మండిపడుతున్నారు. నిర్లక్ష్యపు సర్వే వలన కూటికి కష్టపడుతున్న కడు పేద వారి యొక్క సొంత ఇంటి కల కలగానే మిగిలపోతుందని అన్నారు. కాబట్టి పేదలకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించి ఇళ్ళు లేని పేదవారిని నిర్ధారించి గృహలక్ష్మి పథకం కింద వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి వారికి తగిన న్యాయం జరిగేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# తిరంగ ఇడ్లీ ఉడిపి హోటల్లో హల్‌చల్





పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శ్రీరామ ఉడిపి హోటల్‌లో తిరంగ ఇడ్లీలు తయారు చేయడంతో హల్‌చల్ అయింది. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ హోటల్ యజమాని పంచగిరి సుధాకర్ తిరంగ ఇడ్లీలు తయారు చేయడం ఇక్కడ చర్చనీయంగా మారింది. మూడు రంగాలతో తయారు చేసిన ఇడ్లీలు కనిపించడంతో కస్టమర్లు ఇష్టంగా తిన్నారు. దేశభక్తిని చాటేందుకే ఈ ప్రయత్నం చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని సుధాకర్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని, అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారని వారందరికీ మనం రుణపడి ఉంటామన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

# మంగపేట స్టేషన్ నుండి నలుగురు పరార్

### అనుమానితులే అంటున్న ఎస్ఐ

మంగపేట ఆగస్టు15, ప్రభాతవార్త

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో గత 5రోజుల క్రితం కమలాపురంలోని శ్రీశిరిడీ సాయిబాబా ఆలయంలో జరిగిన దొంగతనం కేసులో కమలాపురం గ్రామానికి చెందిన 4అనుమానితులను ధర్యాప్తులో భాగంగా విచారణ నిమిత్తం మంగపేట పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. వారు మంగళవారం ఉదయం పోలీసుల కళ్ళుకప్పి స్టేషన్ నుండి పారిపోయారు. మంగపేట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న క్రమంలో వారిని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉండమని చెప్పగా వారు చెప్పకుండా వెళ్ళి పోయారని ఎస్ఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆనలుగురు వ్యక్తులు పోలీస్ కష్టడీ నుండి పారిపోయినట్లు ప్రచారం జరుగుతుంది పోలీస్ స్టేషన్ నుండి వెళ్ళిన



ఆనలుగు వ్యక్తులు అనుమానితులు మాత్రమే వారు వెళ్ళిన విషయం కూడా వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగిందని. వారి తల్లిదండ్రులు అనుమానితులను హాజరు పరుస్తామని తల్లిదండ్రులు తెలిపారని స్టేషన్ నుండి వెళ్ళిన సదరు వ్యక్తులు అనుమానితులు మాత్రమే అని దొంగతనం చేసినట్లు ఇంకా నిర్ధారణ కాలేదని కావున కేసు ధర్యాప్తు కొనసాగుతుందని నిజమైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని మంగపేట ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలి

### బిజెపి మండల అధ్యక్షులు కె.యాదగిరి

### బిజెపి మండల ప్రధానకార్యదర్శి సంతోష్

వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి అన్నారు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాళ్లపాడులో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత దేశంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా పాలకులు చూడాలని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సాధనలో అనేక మంది తమ ప్రాణాలు కోల్పోయారని వారి ఆశయాల సాధను కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పచ్చిమట్ల తిరుపతి, గూడెపు సంతోష్, వీరెందర్, సురేష్, గంగుల రాజ్ కుమార్, బెల్లంకొండ వినోద్, కొత్త వీరస్వామి, రమేష్, సీనియర్ నాయకులు, పత్తి నాగేశ్వర్ రావు, రామిడి కరుణాకర్ రెడ్డి, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో వెంకట రమణకు లభించిన ఉత్తమ అవార్డు



ఐనవోలు,ఆగస్టు15,ప్రభాతవార్త

ఐనవోలు మండల కేంద్రంలో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకట రమణ సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ ఎంపీడీవోగా ఎంపిక చేశారు.మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డును ఆమె అందుకున్నారు.ఈ సందర్భంగా మండల,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు ఎంపీడీవోను అభినందించారు.

# ఐనవోలు ఎంపీపీకి దక్కిన ఉత్తమ పురస్కారం

ఐనవోలు,ఆగస్టు15,ప్రభాతవార్త

ఐనవోలు మండల ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించినందుకుగాను జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు ఆమె ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ఉత్తమ ఎంపీపీగా ఎంపిక చేశారు.మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 77వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీపీ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఎంపీపీ అవార్డు గ్రహీత ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఉత్తమ ఎంపీపీ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులకు,జిల్లా,మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాకు సిద్ధమవుతున్న ఎంపీటీసీలు ... ?

ఏటూర్‌నాగారం,ఆగస్టు 15, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండలంలోని ఐదుగురు ఎంపిటీసీలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏటూర్‌నాగారం ఎంపీపీపై సదరు ఎంపీపీపై సదరు ఎంపిటీసీలు గత నెలలో అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీవోకు అందజేశారు. కానీ అవిశ్వాసంపై అధికార పార్టీ నాయకులు స్పందించకపోవడంతో కలత చెందిన ఎంపిటీసీలు అవసరమైతే పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# మంగపేటలో ఘనంగా స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలు

మంగపేట ఆగస్టు15, ప్రభాతవార్త

మంగపేట మండలంలో 76వ స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.

మంగపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవికుమార్ జాతీయ జెండా ఎగురవేయగా రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ తోట రమేష్, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఎంపిడిఓ కార్యాలయంలో ప్రత్యేకాధికారి తుల రవి, జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య, కమలాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి సాధు మురళి, మంగపేటలో హీరూ నాయక్, భోరునర్సాపురం, మల్లూరు, తిమ్మంపేట, కోత్తపేట, మల్లూరు, పాలాయిగూడెం, రాజుపేట, దోమెడ, బుచ్చంపేట, నర్సింహసాగర్ గ్రామ పంచాయితీల్లో ఆయా కార్యదర్శులు, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి షకీల్, అంబేద్కర్ భవనంలో హరిక్రిష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు.




# ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- హాజరైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, పోలీస్ కమీషనర్**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
వరంగల్ ఓసిటీ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, ఎంపి పసునూరి దయాకర్, మేయర్ గుండు సుధారాణి, జడ్పి చైర్‌పర్సన్ గండ్రజ్యోతి, ఎమ్మెల్యే అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, కలెక్టర్ పి.ప్రావీణ్య, పోలీస్ కమీషనర్ ఏవీ రంగనాథ్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని యువత వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు. కేసిఆర్ కేటీఆర్ నాయకత్వ ంలో తెలంగాణ రాష్ట్రం, అభి వృద్ధిలో పోటీపడి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింద న్నారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పలువురు అధికారులకు, ఉద్యోగులకు వరదల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న ప్రజలకు ఉత్తమ పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా ఆరోగ్య , వైద్యశాఖ జిల్లా షెడ్యూల్ కులముల సేవ సహకార అభివృద్ధి సంఘం, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖల నుండి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిదులు వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ కమీషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ క్రైం ఆగష్టు15
ప్రభాతవార్త:
భారతదేశానకి స్వాతంత్ర్యం వచ్చి77 సంత్స రాల సంధర్భంగా వరంగల్ కమీషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగ నాథ్ పాల్గొని



జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి చిన్న పిల్లలకు విధ్యార్థులకు స్వీట్లు పంపిణీచేసి శుభా కాంక్షలు తెలపుకుని జాతీయ జెండా పండుగ జరుపుకున్నారు. ఈ సంధర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ భారతదేశాన్ని పరిపాలి ంచిన బ్రిటీష్ బానిస బ్రతుకుల నండి విముక్తి కోసం ప్రాణాలను అర్పించిన సమర యోధులను స్మరించుకోవడం భారతీయుల బాధ్యత అన్నారు. సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, మహాత్మగాంధీ వంటి మహానుబావుల ప్రాణత్యాగ ఫలితమే మన స్యేచ్ఛా జీవితం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంలోని సెంట్రల్, ఈస్ట్ వెస్ట్ జోన్ల అదనపు క్రైం డిసిపిలు, ఎసిపిలు పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు అన్ని విభాగాల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెండా పండుగలో కుసుమ సతీష్ బాబు

**ఎందరో ప్రాణాల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా జీవితం**

**వరంగల్ తూర్పులో పలు చోట్ల జాతీయ జెండా ఆవాష్కరణ**



వరంగల్ అగస్టు 15
ప్రభాతవార్త:
భారతదేశానకి స్వాతంత్ర్యం వచ్చి77 సంత్సరాల సంధర్భంగా వరంగల్ తూర్పు నియోాజవర్గంలో పలుచోట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్‌బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ కొన్నివత్స రాలుగా భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ బానిస బ్రతుకుల నండి విముక్తి కోసం ప్రాణాలను అర్పించిన సమర యోధులను సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, మహాత్మగాంధీ వంటి మహానుబావుల ప్రాణలత్యాగ ఫలితమే మన సేవ్వచ్ఛా జీవితమని అలాంటి మహానీయులను స్మరించుకోవడం భారతీయుల బాధ్యత అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో దేశంలోని అన్నివర్గాల ప్రజల్లో దేశ భక్తిని నింపిన ఘనత దేశ ప్రధానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎరకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, జిల్లా ప్రచార కార్దర్శి భైరి శ్యాం, జిల్లా ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, కాసు శిల్ప, సింగారపు సజాత, మాచర్ల ధీన్‌దయాల్, ఒంటెల ప్రసాద్, మైదం వీరస్వామి, తూర్పు బిజెపి శ్రేణులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



నడికూడ,ప్రభాతవార్త:
పరకాల నియోజక వర్గం నడికూడ మండల కేంద్రంలోని బీజేపి కార్యాలయంలో మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,పరకాల నియోజక వర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పెసరు విజయచందర్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణరావు,హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి,నడికూడ మండల ఇంచార్జ్ కొండి జితేందర్ రెడ్డి మరియు మండల బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాయంలో జెండా ఆవిష్కరించిన డా.వన్నాల

వరంగల్ అగస్టు 15
ప్రభాతవార్త:
భారతదేశ ప్రధాని నరేంద్రమోధీ పిలుపు మేరకు నగరంలో ప్రతీ ఇంటిపై 77వ స్వాతంత్ర్యం జాతీయ జెండా ఆవిష్కరణలో బాగంగా వరంగల్ తూర్పు



కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి శ్రేణులతో కలిసి డా.వన్నాల వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపులో బాగంగా ఘర్ ఘర్ హర్ ఘర్ తిరంగాకు ప్రజల్లో దేశ భక్తి పెరిగిందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో దేశభక్తి దైవభక్తి బలపడుతుందని భారతీయ సంస్కృతి కాపాడపడుతుందని ఆ ఘనత నరేంద్రమోదీకే దక్కుతుందని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో దేశంలోని అన్నివర్గాల ప్రజల్లో దేశ భక్తి పెరిగిందని దేశ ప్రజలకు బిజెపితోనే సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ఉఫాధ్యాక్షులు పిట్టల కిరణ్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, మల్లాడి తిరుపతి రెడ్డి, మాదాసు రాజు, వంగ సంపత్ తూర్పు బిజెపి శ్రేణులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్, ఆగస్టు15,
ప్రభాతవార్త
జిల్లాకేంద్రంలోని హంటర్‌రోడ్డు ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు



ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్య సించి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయెధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాద్యాయులు ఆర్.వెంకటేశ్వర్లు, మడిశెట్టి సుధ, సుమిత, రేఖ, సరిత, సునిత, రషిద, శ్రీదేవి, నిరూప, శైలజ, పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మన అగ్రిటెక్ ఎండి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో భాగంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్, వినయ్ భాస్కర్, సీపీ రంగనాథ్ చేతుల మీదుగా వ్యవసాయంలో అధునీకరణ దిశగా కృషి రైతులకు మన అగ్రిటెక్ ఫౌండేషన్‌ని ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మన అగ్రిటెక్ ఎండి. ఫౌండర్ అయిన పాశికంటి రమేష్‌ను అభినందిస్తూ ప్రోత్సాహక ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## డివిజన్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



వరంగల్ మహానగరంలోని 12, 22, 23, 26, 28, 34 డివిజన్లలో ఏర్పాటు చేసిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ల వారిగా స్థానిక కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, బస్వరాజు కుమారస్వామి, కావటి కవిత, బాలిన సురేష్, మాజీ కార్పొరేట్ యెలుగం శ్రీనివాస్ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ గందె కల్పన నవీన్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వరదల్లో కూడా ఉత్తమ విధులు నిర్వహించిన అధికారులను సిబ్బందికి శాలువాలతో సత్కరించారు. ఈ సంరద్భంగా డివిజన్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్కూల్ పిల్లలకు స్థానిక ప్రజలకు పండ్లు స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ, నాయకులు, ఆడెపు శ్రీనివాస్, ముఖ్య నాయకులు ఎలకంటి సతీష్, శరత్, శంకర్‌సింగ్, సోల రాజు, డా.బందెల మోహన్‌రావు, రవి, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ ప్రాంతంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్**

వరంగల్ అగస్టు 15
ప్రభాతవార్త:
వరంగల్ తూర్పు నియోజవర్గంలోని 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో వరంగల్ ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు



వెంకటేశ్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చింతల్ ఆటో యూనియన్ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200ఏండ్లపైగా భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ బానిస బ్రతుకుల నండి విముక్తి కోసం ప్రాణాలను అర్పించిన సమర యోధులను స్మరించుకోవడం భారతీయుల బాధ్యత అన్నారు. సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, మహాత్మగాంధీ వంటి మహానుబావుల ప్రాణత్యాగ ఫలితమే మన స్యేచ్ఛా జీవితం అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఐటి సోషల్ వీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, చింతల్ ఆటో యూనియన్ అధ్యక్షులు ముద్దకుల వెంకట్, ఉపాద్యక్షులు రాజు, హరినాథ్, కుమారస్వామి, కార్తిక్, బిజిపి డివిజన్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుస్స శ్రీధర్, కార్యదర్శులు బంక రాజ్‌కుమార్, ఆకారపు శేఖర్, జోగు రాజేంద్రప్రసాద్, సిద్ధరాజు, గుండేటి రాజు, ఊరుగోండ గోపి, హనుమాండ్ల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కేంద్రంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..!

**- జెండా ఆవిష్కరించిన అధికారులు.. ప్రజాప్రతినిధులు**

భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మువ్వన్నెల తివర్ణ పతాకం రెపరెపలాడింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఆయా శాఖల అధికారులు జెండాలు ఆవిష్కరించి వందనం చేశారు. జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాములు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రావణ్‌కుమార్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లావణ్య, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంక్షేమాధికారి కార్యాలయంలో డీడబ్ల్యువో శైలజ, ప్రగతిభవన్‌లో డీఆర్‌డీవో పీడీ పురుషోత్తం, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమాదేవి, మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణితో పాటు ఆయా వార్డుల్లో సంబంధిత వార్డు కౌన్సిలర్లు జాతీయ పతాకాల్ని ఆవిష్కరించి వందనం చేశారు.



# డీఎంగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ



భూపాలపల్లి రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త: భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ డి. లక్ష్మీనారాయణ మంగళవారంబాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం డిపో మేనేజర్‌గా పని చేస్తున్న ఆయన బదిలీపై భూపాలపల్లికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను డిపోలోని పలువురు అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలి పుష్పగుచ్ఛాలు అందించారు. డిపో లాభాల బాటలో నడిచే విధంగా ప్రతీ ఒక్కరు తోడ్పాటును అందించాలని నూతన డీఎం కోరారు. అలాగే ప్రజలు కూడా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణాలు చేయాలని.. ఆర్టీసీ ప్రయాణాలతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని సూచించారు. కాగా, గతంలో ఇక్కడ డిపో మేనేజర్‌గా పని చేసిన ప్రతిమారెడ్డి బదిలీపై నిర్మల్ డిపోకు వెళ్లిన విషయం విధితమే.

## పల్లా చేతుల మీదుగా ప్రశంసా అందుకున్న సీఐ



కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త: విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబర్చిన కాటారం సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పొన్నమనేని రంజిత్‌రావుకు.. స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌స్టేడియంలో జరిగిన వేడుకల్లో ప్రశంసా పత్రాన్ని పల్లా చేతుల మీదుగా సీఐ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఎస్పీ పుల్లా కరుణాకర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మల్హర్ రావు, ఆగస్టు 15, ప్రభాతవార్త: మండలంలో 77 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ప్రకాష్‌రావు, ఠాణాలో ఎఎస్సై కుమారస్వామి, జూనియర్ కళాశాలలో దేవరాజ్, రేంజ్ కార్యాలయంలో రేంజర్ కిరణ్‌కుమార్‌తో పాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు జెండా ఆవిష్కరించి వందనం చేశారు.

## సమర యోధులను స్మరించుకోవాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి**



వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త: బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడానికి తమ ప్రాణాలర్పించిన సమరయోధులను స్మరించుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడులో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, సర్పంచ్ మేడబోయిన అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, ఎంపీటీసీ అశోక్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, మాజీ సర్పంచ్ సాధ యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, బిఆర్ఎస్ నాయకులు రామిళ్ల రాజేందర్, నర్ర తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతకాం ఆకారంలో దర్శనమిచ్చిన త్రినేత్రుడు

**-స్వామిని దర్శించేందుకు పోటెత్తిన భక్తజనం**



నల్లబెల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త: నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివలింగానికి అర్చకుడు శ్రీనివాసశర్మ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆ త్రినేత్రుడికి త్రివర్ణ పథకాం ఆకారంలో తీర్చిదిద్దారు. దీంతో త్రినేత్రుడు త్రివర్ణ పథకం రంగులతో భక్తులకు దర్శనమిచ్చారు. విషయం తెలుసుకున్న భక్తులు తండోప తండాలుగా స్వామివారిని దర్శించుకునేందుకు భారులు తీరారు. ఈ ఆలంకరణ పలువురిని ఆకర్షించింది. ఈ ఆకారంతో స్వామివారిని అలంకరించిన అర్చకుడు శ్రీనివాస్‌శర్మను భక్తులు అభినందించారు.

## ఖానాపురం ఏఈవోకు ఉత్తమ అవార్డు



ఖానాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త: మండలంలోని అశోక్‌నగర్‌లో ఎఈవోగా విధులు నిర్వర్తిస్తున్న నాగరాణి రైతులకు ఉత్తమ సేవలను అందించినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతులకు సేవలందించి ఉత్తమ అవార్డుకు అందుకున్న సందర్భంగా మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కాశిందేవిపేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త : మండలంలోని కాశిందేవిపేటలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డా.భూక్య అమర్ సింగ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకావిష్కరణ జరిగింది. ఆయన మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాలు బ్రిటిష్ పాలకులు మన దేశాన్ని దోచుకునా న్నరని, వారిని ఎదురొడ్డి పోరాడి ఎంతో మంది ప్రాణాలర్పించారని తెలిపారు. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య సాధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ స్వామిరావు, నాయకులు రాజ హుస్సేన్, ఎండీ. అసీం అక్తర్, భాస్కర్, హరిసింగ్, లక్ష్మయ్య, రంజిత్, పురుషోత్తం, సలేందర్, రాములు, సదర్ లాల్, నరసయ్య, అంకూస్, శ్రీనివాస్, సరస్వతి, జక్కోజు, అనసూయ పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై



మల్హర్ రావు, ఆగస్టు 15, ప్రభాతవార్త: భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని కొయ్యూరు ఎస్సై వి. నరేష్ మంగళవారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా స్పెషల్ అవార్డు అందుకున్నారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడి విధి నిర్వహణలో అసాధారణమైన ధైర్య సాహసాలు ప్రదర్శించడం పట్ల ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా డీజీపీ అంజనీకుమార్, జిల్లా ఎస్పీ కరుణాకర్, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, కాటారం సీఐ రంజిత్‌రావులు కూడా ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు.

## పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలి

**- తుల్సేగారి శ్రీనివాస్**



కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్య వేదిక స్థాపించడం జరిగిందని, పార్టీలకు అతీతంగా అందరు కలిసి పోరాడితే రాజ్యాధికారం సాకారం అవుతుందని మున్నూరుకాపు సంఘం నాయకులు తుల్సెగారి శ్రీనివాస్ అన్నారు. బహుజన ఐక్య సంఘం ఆధ్వర్యంలో ధన్వాద గ్రామ సర్పంచ్ జంగిల్ నరేష్, ఉప సర్పంచ్ జంగిలి రజిత, వార్డు మెంబర్ మానస శంకర్, మార్కర్ రవి, దాతు స్వప్నలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో ఇంత గొప్ప ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఐక్యవేదిక నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి ఉద్యమాలకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్ని ఆటంకాలు ఎదురైన అందరం ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జెండా పండుగ



కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య జెండా ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, పీఆర్ ఏఈ అశోక్, ఏపీవో వెంకన్న, అ సీనియర్ అసిస్టెంట్ విద్యానాథ్, టైపిస్ట్ సొల్ల రవిశంకర్, సీఓలు బాలయ్య రాజు, టీఏలు శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త-హన్మకొండ:**

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని మంగళవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటీస్ పాలన కింద బానిస జీవితం గుడుపుతున్న దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలను అందించింది కాంగ్రెస్. భారతదేశానికి స్వాతంత్ర్య పోరాటంలో స్వాతంత్ర్యం సాధించిన కాంగ్రెస్ పార్టీలో ఉండడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది కాంగ్రెస్ నేతలు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. ఇండియాన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొత్త ఓటరు నమోదు డిజిటల్ మొబైల్ వ్యాన్‌ను హన్మకొండ జిలాలన కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఇది దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ పార్లమెంట్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి ప్రదాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి సభ్యులు గంగారపు అమృత రావు, పిసిసి మాజీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, మిర్జా అజీజుల్లా బేగ్, బంక సరళ, పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, కూర వెంకట్, గుంటిస్వప్న, జి సాగరిక రావు, జి రమాకాంత్ రెడ్డి, అలువాల కార్తిక్, ఖాజా మొహినుద్దిన్, పులి రాజు, కే భారతి, బంక సంపత్, అంబేద్కర్



రాజు, బాబా భాయ్, మహహ్మద్ జాఫర్, కొండా నాగరాజు, తక్కలపల్లి మనోహర్, పాలడుగుల ఆంజనేయులు, అఫ్షర్, గజపాక రమేష్, అజ్గర్, శ్రీదర్‌యాదవ్, వల్లపు రమేష్, కొండుక ప్రదీప్, తడక సుమన్, మేరి, సుకన్య, రాజు, రూపిరెడ్డి సాయిలు, బోంత సారంగం, ఎర్ర మహేందర్, వంశీ, ప్రశాంత్, శ్రవన్, వంశీ, శివ, అబ్దుల్, సాజిద్ పైముద్దిన్, ఇబ్రహిం, షరీఫ్, సుభాని, హుస్సేన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త-హన్మకొండ:**

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హన్మకొండ రాజాజీ నగర్‌లో తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్ రావు జాతీయ జెండాను ఎగురవేయగా గాంధీజీ చిత్రపటానికి తెలగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి యం డి రహీమ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ



త్యాగానికి, శాంతికి, అభ్యుదయానికి, ధర్మానికి చిహ్నమైన జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం సంతోషంగా ఉందని, వారు కోరుకున్న శాంతి, సౌభ్రాతృత్వాలు జాతి సంపదను పెంపొందించి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని, వారి ఆశయాలను ప్రభుత్వాలు సాధించాలని విద్యాసాగర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి యండి రహీమ్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, బర్ల యాకుబ్, కాగితాల జయశంకర్, హరిధాస్యం సురేష్, కుసుమ శ్యామ్ సుందర్, అనిశెట్టి సతీష్, బైరి శేషాద్రి, తోట రమేష్, కిన్నెర సుధాకర్, సిరాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఐడివోసి నిర్మాణ స్థలంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ చైర్మన్

**ప్రభాతవార్త-హన్మకొండ:**



భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐడివోసి నిర్మాణ స్థలంలో జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపీ పసునూరి దయాకర్, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జెడ్‌పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, శాసనసభ్యులు ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య, అదనపు కలెక్టర్‌లు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్నావిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్

**ప్రభాతవార్త-హన్మకొండ:**




77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్. ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్రాజు యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, రైతు సమన్వయ సమితీ జిల్లా కో ఆర్డినేటర్ లలిత యాదవ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారం అందుకున్న వెంకట్‌రెడ్డి



**పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త**

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పరకాల పురపాలక సంఘం శానిటరీ ఇన్స్‌పెక్టర్ గంజి వెంకట్‌రెడ్డి, ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ప్రతి సంవత్సరం జిల్లా స్థాయిలో హన్మకొండ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో అనంతరం ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేస్తారు. ఈ పురస్కారాలలో భాగంగా విధులలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు పురపాలక సంఘంలో శానీటరీ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న వెంకట్‌రెడ్డికి కలెక్టర్, చీఫ్‌విప్‌లు ప్రతిభా అవార్డులను అందజేశారు.

## సామాజిక సంఘ సేవ అవార్డు అందుకున్న పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి



**రాయపర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా ఎండి పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం సామాజిక సంఘ సేవ అవార్డును హనుమకొండలోని జిల్లా పరేడ్ గ్రాంధ్‌లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అందజేశారు. గత నెలలో వచ్చిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు తక్షణ సహాయార్థం దాదాపు 400 కుటుంబాలకు సరిపడా సరుకులను అందించిన ఎస్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా ఎండి పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సంఘ సేవకునిగా గుర్తించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.216 కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త**



పరకాల నియోజకవర్గ అబివృద్ధికి రూ.216 కోట్ల 5లక్షల నిధులు మంజూరైనట్లు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 36రహదారులకు రూ. 146 కోట్ల 40 లక్షలు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం, పలు, నూతన రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రూ.130 కోట్ల ఐదు లక్షలతో 6 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అడగానే నిధులు మంజూరు చేసిన సీఎం కేసిఆర్‌కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. సీఎం కేసిఆర్ పాలనతో తెలంగాణ అభివృద్ధి చెందిన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశమంతా అనుసరిస్తున్నారన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని పేద రైతు కష్టం తెలిసిన పెద్ద రైతు కేసిఆర్ అని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి స్వాతంత్ర దినోత్సవ కానుకగా లక్ష రూపాయలలోపు ఉన్న రైతుల పంట రుణాలన్నీ రూ.5809.78కోట్ల మాఫీ చేసి 16,22,330 మంది రైతులు రుణవిముక్తులను చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేసిందేమి లేదని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో చిల్లర రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని ప్రజలకు వారి చిల్లర చేష్టలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త-హన్మకొండ:**



హన్మకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్‌లోని బిజెపి హన్మకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా 76వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రదాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల వేశాదారణలో అలరించిన చిన్నారులు

**రాయపర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త**



మండలంలోని మొరిపిరాల గ్రామంలోని ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం విద్యార్థులు మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను పురస్కరించుకొని స్వాతంత్ర్య సమరయోధుల వేషాదారణలో చిన్నా రులు అలరించారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రాధానో పాధ్యాయులు రేవూరి వినోద్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్ పెందోట పద్మ చిన్నారులను అభి నందించారు. భారత మాతగా భవాని, లిప్సిక, తెలం గాణ తల్లిగా శ్రీహ ర్షిత, డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌గా సనయ్, మహాత్మ గాంధీగా సాద్విక్, నెహ్రూగా సాహిత్, భత్‌సింగ్‌గా తేజ, అల్లూరి సీతారామరాజుగా రిశంక్, ఝూన్సీ, లక్ష్మీబాయిగా సహన, స్వాతంత్ర్య సమరయోధుల వేషాదారణలో గ్రామస్తులను ప్రజలను అధికారులను మంత్రముగ్ధుల్ని చేశారు.

# నర్సంపేటలో రేపరేపలాడిన త్రివర్ణ పతాకం

**నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఎగుం వేసిన శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. అనంతరం నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ప్రముఖ పాత్ర పోషించిన ఎందరో త్యాగమూర్తులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్, పట్టణ పార్టీ బాధ్యులు, కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులుపాల్గొన్నారు.





**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నర్సంపేటలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి భారత స్వతంత్ర్య సంగ్రామ అమరవీరులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో మత విద్వేసాలకు తావు లేదని నేటి ప్రభుత్వాలు కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయం పర్బం గడుపుతున్నారని, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో కేవలం 26 గ్రామాలకు మాత్రమే విద్యుత్ సౌకర్యం ఉండేదని, తినడానికి తిండి లేని స్థితి నుండి ఈ రోజు విద్య వైద్యం ఉపాధి అనేక విద్యాసంస్థలు ఐఐటీలు ఇస్రో వంటివి దేశ భవితకు నాంది పలికింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్ టీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, కౌన్సిటర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద సాంబయ్య, ఒర్సు అంజలిఅశోక్, ఇస్లవత్ పద్మభాయ్, నూనె పద్మ, ఆడుపు రమాదేవి, బాణాల ప్రసన్నశ్రీనివాస్, లాక్కార్స్ రజిత రమేష్, కాట ప్రభాకర్, ముట్టినేని వెంకన్న, మసూద్ భాయ్, ఎడ్ల ప్రతాప్ రెడ్డి, మెరుగు సాంబయ్య, తుమ్మలపెల్లి సందీప్, పుల్లూరి రవి, గాజుల రమేష్, వడ్డె కుమారస్వామి, పోతారబోయిన చంద్రమౌళి, మాదాసి రవి, వేముల సారంగం గౌడ్, పంబి వంశీకృష్ణ, కాట రఘు, కొలువుల వెంకటేశ్వర్లు, దూడెల సాంబయ్య, మోటం రవికుమార్, చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు, చింతల క్రాంతి రెడ్డి, వార్డు సభ్యులు, ముక్య నాయకులు ఒర్సు సాంబయ్య, ఒర్సు తిరుపతి, ఆలకుంట నాగులు, నాడెం నగేష్, గిరగాని రమేష్, పొన్నం నరసింహారెడ్డి, కొండి సుదర్శన్, రామగోని శ్రీనివాస్, డిష్ బాబా, జన్ను మురళీ, అయుబ్ ఖాన్, చిగురు కమలాకర్, ముత్యాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆద్వర్యంలో..**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహ రాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ తదితర నాయకులు పాల్గొన్నారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో రెవిన్యూ డివిజన్ కార్యాయలంలో ఆర్డీవో కృష్ణవేణి, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మోతె కళావతి, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ తిరుమల్, పోలీస్టేషన్‌లో సిఐ రవికుమార్ జెండావిష్కరణ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గుంటి రజిని కిషన్ జెండా ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు సింగిరికొండ మాధవశంకర్ జెండా విష్కరణ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. పట్టణంలోని రామాలయ వీది అంగాన్వాడీ సెంటర్‌లో కౌన్సిలర్ రుద్ర రాజేశ్వరి, అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రతిభా సేవా సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ జెండావిష్కరించారు. బహుజన ఐక్యవేదిక కార్యాలయంలో కన్వీనర్ గుండాల మదన్‌కుమార్ జెండావిష్కరణ చేయగా ఈ కార్యక్రమంలో బానోతు సంగులాల్, డ్యాగల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో, ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు జెండావిష్కరణ చేశారు.

**ఖానాపురంలో..**

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిడివో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, తమసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్, స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్ఐ మాధవ్‌గౌడ్‌తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు.

**చెన్నారావుపేటలో..**

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బాదావత్ విజేందర్, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, పోలీస్టేషన్‌లో ఎస్ఐ మహేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సరోజ, కస్తూర్బా గురుకులంలో స్పెషల్ ఆఫీసర్ రజిని, సహకార సంఘాల్లో చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, గ్రామ పంచాయతీలో తప్పెట కుండె మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కన్వీనర్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూక్య గోపాల్‌నాయక్, సిద్దార్థ గురుకులంలో చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘంలో అధ్యక్షుడు బండి ఉపేందర్, జాతీయ జెండాలు ఎగురవేశారు. అలాగే ఆటో యూనియన్ హమాలీ, కార్మికులుతో పాటు అన్ని గ్రామాల్లో మువ్వెన్నెల జెండా రెప రెప రెపలాడింది.

**నెక్కొండలో...**

మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు, సీఈవో, స్టాఫ్, మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి రమేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, సర్పంచ్‌లు గ్రామ పార్టీ అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్టేషన్‌లో ఎస్ఐ జానీపాషాలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు.

**నల్లబెల్లిలో..**

మండలంలోని 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రాజేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పోలీస్టేషన్‌లో ఎన్.నగేష్, ప్రెస్‌క్లబ్ ఆవరణంలో అధ్యక్షుడు ఎండి.చాంద్‌పాషా, మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్‌లు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. వివిధ పార్టీ కార్యాలయాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో, పాఠశాలల్లో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులతో పాటు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని అమీనాబాద్ గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ అన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారంగా ఉదయం పూట రాగిజావ పంపిణి చేపట్టింది. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ మోడల్‌పాఠశాలలో అల్పాహారంగా రాగిజావ పంపిణి కార్యక్రమాన్ని సర్పంచ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్‌శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## చెన్నారావుపేట డిప్యూటి తహసీల్దార్‌కు ఉత్తమ అవార్డు

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**



చెన్నారావుపేట డిప్యూటి తహసీల్దార్ జీ.మధుసుధన్, జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లో జరిగినా శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా డిప్యూటి తహసీల్దార్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. అలాగే చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జల్లి సబ్ సెంటర్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎం ప్రాన్సిస్కా ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంది.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు తమవంతు ప్రోత్సాహం

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**



ప్రతిభను చాటుకుంటూ ఉన్నత విద్యారంగంలో రాణించే వారికి ఎల్లప్పుడు తమ సహకారం, ప్రోత్సాహం ఉంటుందని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక సిద్దార్థ గురుకులంలో 2021 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత చదువుల్లో సత్తాచాటుతున్నారు. ఈ మేరకు భూక్యబాలాజీ, నితీష్‌రెడ్డి, వినిత్, భూపతి, భరత్‌లు త్రిబుల్‌ఐటిలో సీట్లు సాధించారు. ఈ మేరకు వారిని గురుకులంలో మంగళవారం అభినందించి ఘనంగా సన్మానించారు. అలాగే తమవంతుగా ఒక్కో విద్యార్థికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ గురుకులంలో ఎంతో మంది విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. వారంతా పాఠశాల స్థాయి నుండే నైపుణ్యాన్ని సంపాదించాలన్నారు. సాంకేతిక వైద్య రంగంలో సైతం రాణిస్తున్నారన్నారు. ఇదేకాకుండా రానున్న రోజుల్లో మరికొంత మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, బొనగాల రమేష్‌గౌడ్, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, వైనాల రాజు, విష్ణు, గణేష్, వెంకటేశ్వర్లు, నవీన్, కుమారస్వామి, కవిత, స్వప్న తదితరులు ఉన్నారు.

## ఉత్తమ సర్పంచ్‌గా అవార్డును అందుకున్న హనుమంతరావు

**నెక్కొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త**



77వ సాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీరాజ్‌శాఖ విభాగంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన నెక్కొండ మండలంలోని అమీన్‌పేట గ్రామము, ఉత్తమ సర్పంచ్‌గా గరికపాటి హనుమంతరావు, సెక్రటరీ పుట్టపాక ప్రియాంక ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డును తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జీవైస్‌చైర్‌పర్సన్ గంద్ర జ్యోతి, ఎంపీదయాకర్, నన్నపునేని నరేందర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యే తదితర అతీరథుల మధ్యలో అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చిల్లూరి ఎల్లయ్య, వార్డు సబ్యులు మంద యాకయ్య, డెక్క సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ ప్రభాకర్ రావు**

**హాజరైన ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం**



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టరేట్‌లో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ ఎం.ఎస్ ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పర్యవేక్షణలో పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జిలా ్ల ప్రజలకు హృదయపూర్వక సా ్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం ఒకప్పుడు సంక్షోభంలో కూరుకుపోగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక సిఎం కేసిఆర్ నేతృత్వంలో రూపొందించిన 24 గంటల ఉచిత కరంటు, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో అభివృద్ధి చెందారని అన్నారు. రైతు బంధు పథకంలో ఇప్పటి వరకు 83 వేల 448 మంది రైతులకు 63 వేల కోట్ల 99 లక్షలు వారి ఖాతాల్లో జమయ్యాయని, రైతు బీమా పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 1009 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున 50 కోట్ల 45 లక్షలు రైతుల నామినీ ఖాతాల్లో జమయ్యాయని అన్నారు. పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 91 వేల 505 కార్డులు జారీచేసి, 2 లక్షల 54 వేల 596 నిరుపేదలకు బియ్యం అందిస్తున్నామని రబీ, ఖరీఫ్ పంటలకు 165 కొనుగోలు కేంద్రాల ద్వారా 67 వేల 916 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 138 కోట్ల 62 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని తుపాకుల గూడెం వద్ద గోదావరి పై 6.94 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో బ్యారేజి నిర్మాణం, దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా 6.21 లక్షలు, ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 1,2 కింద 7.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, రామప్ప, లక్నవరం గ్రావిటి కెనాల్ కోసం లక్నవరం సరస్సు కింద 8 వేల 700 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం రూ. 14 కోట్ల 53 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మిషన్ భగీరథ పథకం 981 కి.మీ పైప్ లైన్ పూర్తి చేసి 482 ఆవాసాలకు త్రాగునీరు అందించటం జరిగిందని దీనికోసం 365 కోట్ల 89 లక్షల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. మత్స్యశాఖ, పశు సంవర్థక శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ ల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఈ సంవత్సరం జిల్లాలో 776.3 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు జరిగి, జూలై 27న కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున జంపన్న వాగు ఉప్పొంగి వరదలు రావడం వలన మేడారం, కొండాయి, మల్యాల, దొడ్ల, బూర్గుపేట గ్రామాలతో పాటు పలు ప్రాంతాలు తీ వ్రంగా దెబ్బ తిన్నాయని, ప్రాణ నష్టం జరిగిందని, పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఎనలేని సేవలందించారని ఆయన అభినందించారు. పంచాయతీ ద్వారా 176 ట్రాక్టర్ల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి డంపింగ్ యార్డులకు తరలించడం జరుగుతుందని ప్రభాకర్ రావు తెలిపారు. విద్యాశాఖలో మంగపేట కేజీబివి విద్యాలయంలో ఇంటర్మీడియెట్ విద్యను ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లాలో 30 కళాశాలల్లో టాయిలెట్ బ్లాక్స్ మంజూరు చేశామని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 23 వేల 431 మంది విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, నోటు పుస్తకాలు, 2 జతల దుస్తులు అందించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జడీ ్ప చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, ఓఎస్డీ అశోక్ కుమార్, ఏఎస్పీ సంకీర్త, ఆర్డీఓ కె, సత్యపాల్ రెడ్డి, అదనపు ఎస్పీ సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీలు గై రుద్రమదేవి అశోక్, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, డిసిఓ సర్దార్ సింగ్, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, డిపిఆర్ఓ రఫిక్, డీఈఓ జి. పాణిని, డిడబ్ల్యుఓ ప్రేమలత, జిల్లా వెటర్నరీ వైద్యులు విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరిం చుకొని ములుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరాయి పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులను స్మరించుకొని వారు చూపిన బాటలో నడువాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, డిప్యూటి సీఈఓ రమాదేవి, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, రమేష్ రెడ్డి, వేముల బిక్షపతి, సకినాల శశికాంత్, సురేందర్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్‌సి ఆధ్వర్యంలో జెండావిష్కరణ



**వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల కమిటీ అధ్యక్షులు బొచ్చు రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు మువ్వన్నెల జెండా రెపరెపలాడి భాతరదేశ ఔన్నత్యం ప్రపంచ దేశాలకు చాటిచెప్పే రోజని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, గ్రామస్థులు రవి, రాజేందర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో జెండాపండుగ



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

77వ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమం బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగుంటలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాయి దేశం పాలనలో ఉన్న మన దేశం స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మందల రమణారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా సృజన్ కుమార్



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు15,ప్రభాతవార్త:**

మండల నూతన తహసీల్దార్‌గా సృజన్‌కుమార్ మంగళవారం నాడు బాధ్యతలు స్వీకరించారు సాదరణ బదీల్లో భాగంగా ఇక్కడికి వచ్చిన అయన ఇంతక ముందు ఖానపురంలో డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించారు పదోన్నోతి పొందిన అయనకు నూతన తాహశీల్దార్‌గా ఇక్కడ పదవిబాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ బదీల్లో భాగంగా పదోన్నతి పోంది ఇక్కడకు రావడం సంతోషంగా ఉంది అని రెవెన్యూలో ఉన్న మండల సమస్యల పరిష్కరానికి తన వంతు కృషిచేస్తాను అన్నారు. ఇప్పటి వరకు ఇంచార్జి తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన మహేందర్ ఇక్కడే డిప్యూటీతహశీల్దార్‌గా కోనసాగనున్నారు.

## ఎన్‌హెచ్ఆర్‌సి ఆధ్వర్యంలో జెండావిష్కరణ

**వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల కమిటీ అధ్యక్షులు బొచ్చు రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు మువ్వన్నెల జెండా రెపరెపలాడి భాతరదేశ ఔన్నత్యం ప్రపంచ దేశాలకు చాటిచెప్పే రోజని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, గ్రామస్థులు రవి, రాజేందర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కార్యదర్శికి రాష్ట్రస్థాయి గౌరవ పురస్కారం



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు15,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వీరభద్రవరం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న కోండగోర్ల సంజీవరావుకి రాష్ట్రప్రభుత్వం నుండి రాష్ట్రస్థాయి గౌరవ ప్రధానం లభించింది. వరదల సమయంలో ముత్యంధార జలపాతం వద్దకు వెళ్ళి చిక్కుకున్న పర్యాటకులను రక్షించి ఉత్తమసేవా అందించినందుకుగాను పంచాయతీరాజ్ శాఖ విభాగంలో దీనికి అయన ఎంపికైయ్యారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని గోల్కోండకోటలో జరిగిన జాతీయపతాకావిష్కరణ కార్యక్రమంలో సిఎం కేసియర్ చేతులమీదుగా అయన ఈపురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో గౌరవప్రధానం లబించడం పట్ల అయన అనందం వ్యక్తం చేశారు అయనకు ఈపురస్కారం రావడం పలువురు అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవాలి

**ప్రజాస్వామ్యానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి**

**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

భారత దేశం స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలతో పోరాడి ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని ములుగు ఎంపీపీ గ ండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మ గాంధీ, జవహర్ లాల్, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్, భగత్ సింగ్ లతో పాటు పలువురు దేశం కోసం పోరాడిన ప్రాణా త్యాగం చేసిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశం కోసం బ్రిటిష్ వారితో పోరాడి ప్రాణాలు కోల్పోయి వేలాది మందిని గొప్ప వ్యక్తులను స్మరించుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. 77వ స్వాతంత్ర్య దినోత్స పురస్కరించుకొని ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జన్నారపు శ్రీను, మావురపు తిరుపతి రెడ్డి, గొర్రె సమ్మయ్య, ములుగు బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మేరుడు సంతోష్, పసుల కార్తీక్, ముబీన్, అజిత్, పూర్ణ, ఎంపీడీఓ ఇక్బాల్, ఏపిఓ రాజు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన గండ్రకోట

**శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వైనం**



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భూపాలపల్లి జిల్లాకు ముఖ్య అతిధిగా వచ్చిన రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని, జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, ఎంపీటీసీ జాన్నారపు శ్రీను, ములుగు మండల ఉపాధ్యక్షులు, ఆత్మ డైరెక్టర్ కవ్వంపల్లి బాబు, సర్పంచులు పాపా, తిరుపతి, రూప్ సింగ్, నాయకులు అమరేందర్, పసుల కార్తీక్, ముబీన్, పూర్ణ, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



*కోల్‌బెల్ట్, ఆగష్టు15, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గణతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కార్యాలయాలు, వాడవాడల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్పన్ జక్కు శ్రీహర్షిణి, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పుల్ల కరుణాకర్, డిఎంఅండ్‌హెచ్ఎం కార్యాలయంలో డాక్టర్ శ్రీరాం, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా రవాణ కార్యాలయంలో వేణు, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ రాములు జాతీయ పతాకంను ఎగురవేశారు.

**బిఎంఎస్ ఆద్వర్యంలో :** బిఎంఎస్ బ్రాంచీ కార్యాలయంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ జాతీయ పతాకంను ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో నాయకులు రేణికుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, బోయిన వెంకటస్వామి, అటుకుల రాజిరెడ్డి, బత్తుల స్వామి, సదానందం, ఎండి యూసుఫ్, దామోదర్‌రావు, ఓరం లక్ష్మణ్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీజేపి ఓబీసీ ఆద్వర్యంలో :** బీజేపి సీనియర్ నాయకులు ఓబీసీ జిల్లా అద్యక్షులు దొంగల రాజేందర్ జాతీయ పతాకంను సుభాస్‌కాలనీ సెంటర్ వద్ద ఆవిష్కరించగా నాయకులు నాంపల్లి కుమార్, తాండ్ర హరీష్, ఆసం సురేష్, అర్జున్, అశోక్, సాగరాచారి, కుమార్, దొంగల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సింగరేణి ఆద్వర్యంలో :** సింగరేణి జీఎం కార్యాలయంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఆయా గనుల వద్ద గనుల మేనేజర్‌లు జాతీయ జండాను ఎగురవేయగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు జండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, ఏఐటియుసి కార్యాలయంలో బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టియుసి కార్యాలయం వద్ద బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కామెర గట్టయ్య జాతీయ పతాకంను ఎగురవేశారు.

**పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో :** పట్టణంలో పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు గల మార్కండేయ ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కృష్ణాకాలనీ పద్మశాలి పరపతి సంఘం అద్యక్షుడు భాగవతం బిక్షపతి జాతీయ పతాకంను ఆవిష్కరించారు. నాయకులు గోనే భాస్కర్, ఎలగొండ రాజేంద్రప్రసాద్, పేరాల రవి, కుసుమ క్రిష్ణమోహన్, భీమనాదుని సత్యనారాయణ, దాసరి సుదర్శన్, అందె మురళి, షేర్‌కుమారస్వామి, అడ్డగట్ల శ్రీధర్, అందె కృష్ణ, బీమనపల్లి రమేష్, సంగం దుర్గయ్య, కూచన అశోక్, అందె మురళి పాల్గొన్నారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

*ప్రభాతవార్త,ఆగష్టు 15,బచ్చన్నపేట;*



మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం అంగరంగా వైభవంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వఇంచారు. ఈమేరకు తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విశాలక్ష్మీ, ఎంపీడీవో కార్యలయంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కంకల సతీష్, ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ ఏ శ్రీనివాస్, వెటర్నరి ఆస్పత్రిలో డాక్టర్ రామారావుతో పాటు గ్రామాల్లో సర్పంచులతో పాటు ఇతర సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఎస్సైగా సెలెక్ట్ అయిన సోనికి సన్మానం

*ప్రభాతవార్త,ఆగష్టు 15,బచ్చన్నపేట;*



ప్రభుత్వం ఇటివలే విడుదల చేసిన ఎస్సై ఫలితాల్లో మండలంలోని కొన్నే గ్రామనికి చెందిన కందుకూరి సోనిగౌడ్ సెలక్ట్‌కాగా మంగళవారం పంద్రాగస్టును పురస్కరించుకుని సోనికి ఘనంగా సన్మనాం చేశారు. ఈమేురకు గ్రామసర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్‌తో పాటు గ్రామస్తులు సోనికి శాలువతో సన్మానం చేపట్టి ప్రతి ఒక్కరు సోనిని ఆదర్శంగా తీసుకుని మంచి ఉద్యోగాలు తీసుకరావాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు జవ్వాజి నర్సింహులు, భరత్, దశరథ, తదితరులు ఉన్నారు.

## నీలా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు యూనిఫామ్

*ప్రభాతవార్త,ఆగష్టు 15,రఘునాథపల్లి,*



మండలంలోని ఖీలాషాపూర్ గ్రామాంలోని జెడ్పీ హైస్కుల్ 185 మంది విద్యార్థులకు మంగళవారం నీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకేరకమైన దుస్తులను అందించారు. జూలై నెలలో పాఠశాలను సందర్శించిన నీల ఫౌండేషన్ విద్యార్థులకు యూనిఫామ్స్‌తో పాటు పాఠశాల అభివృద్ధికి సహకరించడం కోరకు ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టు వేడుకల్లో విద్యార్థులకు దుస్తులు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ బృందం భాస్కర్ తల్లి నీల లక్ష్మీ, మామ మునిగెల అంజయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

*ప్రభాతవార్త,ఆగష్టు 15,తరిగొప్పుల, నర్మెట్ట;*



77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నర్మెట్ట, తరిగొప్పుల మండలాల్లో ప్రజలు అధికారులు, నాయకులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు ఆయా ప్రాంతాల్లో జెండాలను ఎగురవేసి విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు మిఠాయిలను పంపిణీ చేపట్టారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జొన్నగొని హరిత, సుదర్శన్‌గౌడ్, తహసిల్దార్ బాశెట్టి హరిప్రసాద్, ఎస్సై దుదిమెట్ల నరేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అధ్వర్యంలో ఫ్రీడం వాక్

*ప్రభాతవార్త,ఆగష్టు 15,పాలకుర్తి;*

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడంవాక్ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జీ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి హజరైనారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యలయం నుంచి రాజీవ్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్‌తో ఫ్రీడం వాక్ నిర్వహించి చీరు వ్యాపారులకు మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జలగం కుమార్, గిరగాని హేమలత, బక్క పుల్లయ్య, నాభూషణం, మానస, భాస్కర్, మల్లారెడ్డి, ప్రభాకర్, రాజేష్, మహేందర్ రెడ్డి, నాగయ్య, సోమయ్య, రమేష్, ఎల్లయ్య, సుధాకర్, అశోక్ ఉన్నారు.



## ఘనంగా జెండా పండుగా

*ప్రభాతవార్త,ఆగష్టు 15,స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్,*



జఫర్గడ్ లింగాలఘనపూర్; భారత దేశంలో సంక్షేమ పథకాలతో అమలులో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని జఫర్డగడ్ కోటాపై జెండాను ఎగురవేశారు. అపంతరం పలు సాంస్కృతిక కార్యమ్రాలను నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని 48 మంది లబ్దిదారులకు కళ్యాణాలక్ష్మీ చెక్కులను అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..76 సంవత్సరాలుగా ప్రపంచంలో భారతదేశం ఒక్కటేఅసమతలు లేకుండా ఉందంటే దానికి దేశప్రజల ఔన్నత్యమే కారణమని అందుకు అందరం గర్వించాలని అన్నారు. ఎందరో వీరుల త్యాగఫలితమే నేటి పంద్రాగస్టు వేడుకలని అన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావం పెంపోందించుకోవాలని సూచించారు. అలాగే స్టేషన్ ఘనపూర్‌తో పాటు చిల్పుర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యమ్రాలను ప్రజలకు వివరించారు. ఈమేరకు పంద్రాగస్టు వేడుకలను ఆర్డీవోతో సహా తహసిల్దార్లు, జెడ్పిటీసీలు, ఆయామండలాల నాయకులు, గ్రామల సర్పంచ్‌లు, ఎంపీడీవోలు, వార్డు సభ్యులు జెండాలను ఎగురవేసి, మిఠాయిలు పంచుకుని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



## మహాదేవుని రూపాలంకరణలో బేబి భార్గవి

### 15 ఆగష్టు సందర్భంగా ప్రత్యే అలంకరణలు

వరంగల్ ఆగష్టు 15 (ప్రభాతవార్త):



భారతదేశ ప్రధాని నరేంద్రమోధీ పిలుపు మేరకు నగరంలో ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరణ వలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం హంటర్‌రోడ్‌లోని గ్రీన్‌హుడ్ పాఠశాలలో చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఏడవ తరగతి చదువుతున్న కె.భార్గవ మహాదేవుని అలంకారంలో అందరిని అబ్బుర పరిచింది. చేసిన నటనకు తోటి విద్యార్థులు కలాకారులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భార్గవిని అభినందించారు, చేసిన ఇలాంటి నటనతో దేశభక్తి దైవభక్తి బలపడుతుందని సామాజిక సాంస్కృతిక అవగాహన అలవాటు పడుతుందని పాఠశాల బాధ్యులు అభిప్రాయం వక్తం చేస్తున్నారు. బేబి భార్గవి ఇకమందు జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్య భవిష్యత్తు సఃఖమయం కావాలని అభిలాషించారు.

## ఎమ్మెల్సీ పోచంపల్లి జన్మదిన వేడుకలు

నడికూడ,(ప్రభాతవార్త):

ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని ఎంపిపి మచ్చ అనసూర్య,వైస్ ఎంపిపి చందా కుమారాస్వామి ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యులు అప్పం చేరాలు,మల్లారెడ్డి ఇతర గ్రామాల ఎంపిటిసి సభ్యులు పాల్గొని ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైస్ ఎంపిపి చందా కుమారస్వామి మాట్లాడుతూ వారి స్వగ్రామం అయిన వరికోల్ గ్రామంలో ఎక్కడా లేని విధంగా అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది..మండల ప్రజల తరుపున,వరికోల్ గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా వలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది.

## ప్రభుత్వ విప్‌ను స్వాగతించిన జడ్పీ చైర్మన్

ములుగు, ఆగష్టు 15, (ప్రభాతవార్త :



ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ ఎం.ఎస్ ప్రభాకర్ రావును ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, రమేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వేముల బిక్షపతి, సురేందర్, శశికాంత్, డోలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో మత్స్యకారుల జెండాపండుగ

ములుగు, ఆగష్టు 15, (ప్రభాతవార్త :



జిల్లాలోని వెంకటాపూర్ మండల ంలోని లక్ష్మీదేవిపేటలో మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం కమ్యూనిటీ భవనం ముందు మంగళవారం స్వాతంత్ర్య దినోత్స వం పురస్కరించుకొని అధ్యక్షులు సాద శంకర్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోండ సారంగపాణి, కార్యదర్శి రెడ్డి సాంబయ్య, డైరెక్టర్లు గాజవేని రమేష్, రజుకర్, రాజ్ కుమార్, సదయ్య, కిషన్, మహిళా సొసైటీ అధ్యక్షురాలు ఎంబటి మమత, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాయపర్తి, ఆగష్టు 15, (ప్రభాతవార్త

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా నిర్వహించారు.సందర్భంగా మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి రైతు వేదిక ఆవరణంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, సొసైటిలో పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారే నర్సయ్య, బురహానుపల్లి గ్రామంలో సర్పంచ్ సూదుల దేవేందర్ జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నరసింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.నయీమ్, గబ్బెట బాబు, ఉండాటి సతీష్, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఘొడిశెట్టి రామారావు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఎంపిటిసి ఐత రామచందర్, మార్గం సారంగం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెల్సోజు రమేష్, దేవస్థాన డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి.ఉస్మాన్, పూర్ణచందర్, వల్లపు వెంకటేశ్వర్లు, కుందూరు యాదగిరిరెడ్డి, తోట సుదర్శన్, సొసైటి డైరెక్టర్లు, పూర్ణచందర్, గబ్బెట యాకయ్య, యాదగిరి, మండల పార్టీ ముఖ్య నాయకులు, బందెల బాలరాజు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, పనికర మల్లయ్య నాగపురి సోమయ్య, పోగులగొండ వేణు, ఐత కుమార్, చందు మల్లేష్, ఎండి. అక్బర్, రాయపర్తి గ్రామ పార్టీ అద్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్, యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, సత్తూరి నాగరాజు, చందు, సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

వెంకటాపురం(నూగూరు),ఆగష్టు15,(ప్రభాతవార్త):

మండల వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకోని వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక పంచాయతీ కార్యలయంలో చిడెం యామిలి జాతీయపతాకాన్ని అవిష్కరించగా మండల పరిషత్ కార్యలయంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్,అటవీశాఖ కార్యలయంలో సెక్షన్ అధికారి దేవా,తాహశీల్దార్ కార్యలయంలో తాహశీల్దార్ సృజనకుమార్,సహకార సంఘం కార్యలయంలో అద్యక్షుడు చిడెం మొహన్‌రావు,టిఆర్ఎస్ పార్టీ దిమ్మ వద్ద మండల అద్యక్షుడు గంపా రాంబాబు,కాంగ్రెస్ దిమ్మ వద్ద మండల అద్యక్షుడు,వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్‌లు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బారతదేశం స్వేచ్ఛవాయువులు పీల్చుకోవడానికి ఎందరో స్వాంతత్ర్య సమరంలో అమరులు అయ్యారు అని వారి అందరి త్యాగఫలమే ఇప్పుడు పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛకు కారణం అని ప్రతి ఒక్కరు దేశభవిష్యత్ కోసం వృద్ది కోసం పాటుపడవాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో జెడ్‌పిటీసి పాయం రమణ,వివిధ పార్టీ నాయకులు బాలసాని వేణుగోపాల్,మన్యం సునీల్‌బాబు,సయ్యద్ హామీద్,చిట్టెం ఆదినారయణ,గోడవర్తి నర్సింహామూర్తి,దనపనేని నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

నడికూడ,(ప్రభాతవార్త):



నడికూడ మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాల యంలో ఎమ్మార్వో నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు.డిటి సత్యనారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మచ్చ అనసూర్య జెండా ఎగురవేశారు.వైస్ ఎంపిపి చందా కుమారస్వామి,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఎంపిటిసి సభ్యులు, కార్యాలయ సిబ్బంది,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో,ప్రభుత్వ కార్యాలయాల్లో, రైతు వేదికల్లో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

# పాలకుర్తి వార్త

## భూపాలపల్లి సీఐకి రాష్ట్ర స్థాయి అవార్డు

కోల్‌బెల్ట్, ఆగష్టు15, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీఐ రాంనర్సింహారెడ్డికి రాష్ట్ర స్థాయి అవార్డును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో మంగళవారం జరిగిన వేడుకల్లో భాగంగా స్పెషల్ అవార్డును సీఐ రాంనర్సింహారెడ్డికి అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కుంటలు, చెరువులు, వాగులు పొంగి ఆకస్మికంగా సంబవించిన వరదల్లో అనేక గ్రామాలు వరద నీటిలో మునిగిపోయాయి. వరద నీటిలో చిక్కుకున్న ఎంతో మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించటంతో పాటు బాధితుల ప్రాణాలను కాపాడటంలో సీఐ రాంనర్సింహారెడ్డి తన వంతు పాత్ర పోషించాడు. అంతే కాకుండా మోరంచవాగు ఉదృతిలో ఓ వ్యక్తి కొట్టుకుపోయి చనిపోగా మృతదేహం కుళ్లిపోగా క్రేన్ల సహాయంతో మోసిన సీఐ రాంనర్సింహారెడ్డిని ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. రాష్ట్ర స్థాయి అవార్డును సీఐ పొందటం పట్ల జిల్లా వాసులు అభినందనలు తెలుపుతున్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై

రేగొండ, ఆగష్టు 15, (ప్రభాతవార్త):



రేగొండ మండల ఎస్సై ననుగంటి శ్రీకాంత్‌రెడ్డి వరుసగా 9 ఉత్తమ ఎస్సై ఆవార్డులు అందుకున్నారు. ప్రతీ పోలీస్‌ఠాణాలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రతీ సంవత్సరం ప్రభుత్వంచే ప్రశంసలు పొందుతున్నారు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మోరంచపల్లి గ్రామంలో అందించిన సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గణపురం, ఆగష్టు 15, (ప్రభాతవార్త):



మండలంలో 77 స్వాతంత్ర్య దినోప్సవ వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కాబట్టి రజిత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాంబ మూర్తి, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ దేవేందర్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, మోడల్ పాఠశాలలో ఉపాధ్యా యులు సుమన్, ప్రొబెల్ పాఠశాలలో ఉపాధ్యాయులు కృష్ణ, నారాయణ, పాఠశాలలో ఉపాధ్యాయులు బానుచందర్, తదితరులు పాల్గొన్నారు.




## దేశ సేవకు పునరంకితం కావాలి

**- జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

*ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్ భూపాలపల్లి జిల్లా:*



దేశ సేవకు పునరంకితం కావాలని జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జెండా ఎగరవేసి వందనం చేవారు. మొదట మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగదనులను స్మరించుకోవడం మనందరి బాధ్యతా అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, మనకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది తమ జీవితాల్ని అర్పించారని కొనియాడారు. సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేసి మెరుగైన సమాజం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు స్పీ రామోజు రమేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వి. శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ రాములు, ఏవో ఫర్జాన, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రతిభకు దక్కిన పురస్కారం.!

**- సీఎం చేతుల మీదుగా ప్రశంసా**

**పత్రాలను అందుకున్న అధికారులు**

*భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



విధుల పట్ల ప్రతిభ కనభర్చిన పలువురు అధికారులకు అరుదైన గౌరవం దక్కింది. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందుకునే ప్రశంసా పత్రాలను జిల్లా పరిధిలోని నలుగురు అధికారులు అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా జిల్లా పంచాయితీ అధికారిని ఆశాలత, భూపాలపల్లి పట్టణ సీఐ రాంనర్సింహారెడ్డి, మల్హర్ ఎస్సై నరేష్, భూపాలపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌లు ప్రశాంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లాలోని పలువురు అధికారులు, సిబ్బంది నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

## - వార్త కథనానికి స్పందన..

**రహాదారికి లైన్ క్లీయర్.!**

**ప్రత్యేక చొరువ తీసుకున్న అన్‌సాన్‌పల్లి సర్పంచ్**

*భూపాలపల్లి రూరల్,ఆగస్టు 15, ప్రభాతవార్త:*

భారీ వర్షాల కారణంగా తెగిపోయిన రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మల్హార్ మండలంలోని అన్‌సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ గుగులోతు జగన్ చొరువతో రహాదారి రాకపోకలకు మార్గం సుగమం అయింది. ఈ నెల 11న వార్తా దినపత్రికలో జంగేడు టూ గొర్లవీడు రహాదారికి బ్రేక్ అనే కథనం ప్రచురితమైంది. ఇందుకు సర్పంచ్ ప్రత్యేక చొరవ చూపారు. జీపీ ఆధ్వర్యంలో లారీ మొరాన్ని తీసుకొచ్చి మంగళవారం తెగిపోయిన రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించారు. దీంతోరాకపోకలు సాగుతున్నాయి. ఈ రహాదారి వెంట సుమారు 5 గ్రామాల ప్రజలు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ తరుణంలో రహాదారి తెగిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు రహాదారికి తాత్కాలిక మరమ్మత్తులు జరుగడంతో రాకపోకలు సాగాయి. ఈ విషయంలో ప్రజలు కూడా హార్షం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి..సంక్షేమ ఫలాలు అద్భుతం.!

**- అన్ని వర్గాల వారికి తెలంగాణ సర్కారు చేయూత**

**- రైతును రాజుగా చూడాలనే దిశగా సీఎం అడుగులు**

**- విద్యా,వైద్యం, కుల వృత్తులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం**

**- ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**- ఘనంగా జెండా పండుగ..**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

*భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో అమలువుతున్న అభివృద్ధి.. సంక్షేమ ఫలాలు ఎంతో అద్భుతమని.. అన్ని వర్గాలకు మేలు జరిగేలా సర్కారు చేయూతనందిస్తుందని ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన వేడుకలకు ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక వాహనంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి పరేడ్‌ను వీక్షించారు. తదుపరి పోలీసుల కవాతును చూసి.. వారిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మానవీయ దృక్పథం, నిర్మాణాత్మకమైన ఆలోచనలతో ప్రభుత్వ పాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**- అలరించిన నృత్యాలు..**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పట్టణంలోనిపలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. దేశ భక్తిని చాటిచెప్పే గీతాలతో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన కనువిందు చేసింది. అనంతరం నృత్యాలు చేసిన వారందరిని పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలు అభినందించి మెమోంటోలు బహుకరించారు.

**- జీవో 58,59 పట్టాల పంపిణీ**

వేడుకల్లో ముగింపులో భాగంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న జీవో నెంబర్ 58,59 కింద పట్టాలను పంపిణీ చేశారు. అలాగే స్వశక్తి సంఘాలకు చెందిన 12 కోట్ల 50 లక్షలు, 48 గొర్రెల యూనిట్లు, సీఎం గిరి వికాసం కింద 7 మోటర్లు, రెగ్యులర్ ఎస్ చేసిన ఆరుగురు పంచాయితీ కార్యదర్శులకు ఉత్తర్వులు, 12 ఈశ్రమ్ కార్డులు అందించారు. వీటితో పాటు ఇటీవల వరద సమయంలో సహాయక చర్యలు చేపట్టిన ఎన్‌డీఆర్ఎఫ్ ముఖేష్ కుమార్ బృందాన్ని అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, ఎస్పీ కరుణాకర్, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణితో పాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సమరయోదుల త్యాగాలు మరవలేనివి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాలు మరవలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మంజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో 77వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరించి వందనం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎంతో మంది మహానీయుల త్యాగాల మూలంగానే రాష్ట్రం సిద్ధించిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్య వాదులు దేశానికి వచ్చి.. దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలన చేసి భారతీయులందరిని బానిసలుగా చేసే తరుణంలో మహాత్మగాంధీ నేతృత్వంలో విరోచితంగా పోరాడి మనకు విముక్తి కలిగించారన్నారు. వారి త్యాగాలు చిరస్మరణీయమని.. మహాత్ముల అడుగు జాడలో ప్రతీ ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్‌చైర్మన్ హరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కటకం జనార్ధన్, నాయకులు సెగ్గం సిద్దు, క్యాతరాజు సాంబమూర్తి, బండారి రవి, మాడ హరీష్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*చిట్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

మండలంలో 77 స్వాతంత్ర్య దినోవ్సవ వేడుకలు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుమన్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వేణుచందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, సివిల్ ఆసుపత్రిలో జీడీ తిరుపతి, ఐకేపీ కార్యాలయంలో కొక్కుల ఉమ, సాంఘీక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ భిక్షపతి, మోడల్ స్కూళ్లో ప్రిన్సిపల్ శేకర్, బీఆర్ఎస్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలలో ఆయా మండలాల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య, బుర్ర వెంకటేష్ గౌడ్, బూట్ల తిరుపతిలు జెండా ఆవిష్కరించి వందనం చేశారు.



## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**- రూ. 50వేల విలువ గల వాటర్ ఫ్రీజర్ల పంపిణీ**

*చిట్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థులు ఔదార్యాన్ని చాటుకున్నారు. సాంఘీక సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు స్థానిక హైస్కూల్‌కు రెండు వాటర్ ఫ్రీజర్లను బహూకరించారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి రూప అమెరికాలో స్థిరపడ్డారు. స్వదేశానికి వచ్చిన రూప దంపతులు 77వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ తత్వాన్ని చాటుకున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం రూప దంపతులు నీటి సౌకర్యం కోసం కృషి చేయడం ఎంతో హర్షనీయమని పాఠశాలయాజమాన్యాలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు పుస్తకాలు, పెన్సీల్స్, ఎరైజర్ చాకుమార్స్, ఇతర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, రఘుపతి, రూప సోదరులు కోడెల సదానందం, రాజమల్లు, రాంబాబు, రాజేష్, మహేష్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## బుల్లితెర నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్‌కు సన్మానం

*గణపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన బుల్లితెర నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ అలియాస్ సైదులుగా హెచ్ఎంటీవీలో పల్లె రాములుతో పాటు సైదులు అనే కామడి క్యారెక్టర్‌తో ఎంతో మంది మన్ననలు పొందుతున్న ఆయన్ను గణపురం మండల ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు ఘనంగా సన్మానించారు. మరింత పేరుప్రఖ్యాతలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, తిక్క సంపత్, చిలువేరు సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, పోతన అశోక్ యాదవ్, గుర్రం తిరుపతిగౌడ్, బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమరయెధుల ఆశయసాధనకై పునరంకితులు కావాలి



మహబూబాబాద్, ఆగస్టు15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయెధుల ఆశయసాధనకై ప్రతి ఒక్కరు పునరంకితులు కావాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఎ మంగళవారం క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ శశాంక, జిల్లా కోర్టులో జిల్లా జడ్జి, జిల్లా ఎస్పికార్యాలయంలో ఎస్పి శరత్‌చంద్రపవార్, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఇమ్మానుయెల్‌లతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయాశాఖల జిల్లా అధికారులు జెండా ఎగురవేశారు.



### మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి జెండా ఎగురవేశారు. మతతత్వ శక్తుల విద్వేష రాజకీయాలతో దేశ లౌకికత్వానికి సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లుతుందని దేశ సమైక్యతకు రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరు అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రసన్నరాణి, మున్సిపల్ ఫ్లోరలీడర్‌లు, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా వేడుకలు.....

మరిపెడ, ఆగస్టు15, ప్రభాతవార్త

మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ



వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపాలిటి కార్యాలయంలో చైర్‌పర్సన్ సింధూరకుమారి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏడి శోభన్‌బాబు, సొసైటి కార్యాల



యంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, సొసైటి కార్యాలయంలో సొసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులు, పోలీస్‌స్టేషన్‌లో సిఐ రాజు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో శిరీష, అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ కారంపూడి శ్రీమతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రవీణ్‌లు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, వైస్‌ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, బిఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, నాయకులు వెంకన్న, శ్రీను, కోఆప్షన్ సభ్యులు నాగేశ్వర్‌రావు, బాక్సు ద్, కైరున్నీసాబేగం, కౌన్సిలర్లు రేఖ, లలిత వెంకటేశ్వర్లు, శ్రీను, కిషన్, ఉపేంద్ర, పరుశురాములు పాల్గొన్నారు.

### తొర్రూరులో....

తొర్రూరు రూరల్, ఆగస్టు15, ప్రభాతవార్త

డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జాతీయజెండాను ఎగురవేసి జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. సిద్దార్ధ హైస్కూల్లో కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ జెండా ఎగురవేశారు.



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ లక్ష్యసాధన దిశగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లాగౌడ్, ప్రభాకర్, భానుచందర్, కుమార్, తోట రమేష్, స్వామి, రాజు, సోమల్లు, మంజుల, విజయలక్ష్మి, కవిత, కల్పన, కోమల, ధనలక్ష్మి, శారధ, కృష్ణవేణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

### మహబూబాబాద్‌లో....

భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో దేశ లౌకిక, సార్వభౌమత్వ రక్షణకై అంకితమవ్వాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. మతతత్వ శక్తుల విద్వేష రాజకీయాలతో దేశ లౌకికత్వానికి సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లుతుందని దేశ సమైక్యతకు రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరు అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, తురక రమేష్, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, నాగరాజు, బూర్గుల కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 18నుండి గార్లలో మణుగూరు సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల

గార్ల ఆగష్టు15 ప్రభాతవార్త:

ఈనెల18 నుండి గార్లలో నిలుపుదల కానున్న మణుగూరు- సికింద్రాబాద్ సూపర్ పాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలను మండల ప్రజలు, వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతాపార్టి మండల అద్యక్షులు జస్వంత్ ఠాకూర్ కోరారు. మణుగూరు- సికింద్రాబాద్ సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ గార్లలో నిలుపుదల కృషి చేసిన మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌ను బిజెపి మండల కమిటి నాయకలతో కలిసి ఆయన మండల కేంద్రంలో మంగళవారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పెరిగిపోతున్న వ్యాపార సంబంధాలు, పట్టణాలలో పిల్లల కళాశాల చదువులు అవసరాల నిమిత్తం గార్ల నుండి హైదరాబాద్‌కు సరియైన ఎక్స్‌ప్రెస్ రైళ్ళ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతువస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మణుగూరు- సికింద్రాబాద్ సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిలుదలతో మండల ప్రజలకు కొంత వెసలుబాటు కలుగనున్నదని సూచించారు. గార్లలో నిలుపుదలకు అనుమతులు ఇచ్చినందుకు రైల్వే మంత్రి, సహకరించిన రాష్ట్రమాజీ అధ్యక్షులు బండి సంజయ్, పట్టువిడవకుండా మంత్రులను కలిసి నిలుదలకు కృషి చేసిన మైనార్టి మోర్చా



రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్ జైన్, లకు మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా, మండల నాయకులు అజ్మీర రాము, జంపాల శ్రీను, తోడేటి నాగరాజు, వెంగళి బుచ్చిబాబు, దేవా, శివకృష్ణ, చిరు, వీర్యనాయక్, కత్తిరాజేష్, ఎడ్ల రాజశేఖర్, తదితరులున్నారు.

## గ్రామగ్రామాన ఘనంగా జెండా పండుగ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు15, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల అధికారులు తమ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలతోపాటు అన్నిపార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా మల్యాల గ్రామంలో ఉద్యానవన పరిశోధణ కేంద్రం (కెవికె)లో శాస్త్రవేత్త కె.భాస్కర్ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది యెధులు స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేశారని అలాంటి మహనీయులను స్మరించుకొని వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ప్రశాంత్‌కుమార్, ఎఈవో కొమ్మినేని వెంకన్న, పాల్గొన్నారు.



## ఉత్తమ కమీషనర్‌గా రాజు

**మరిపెడ,** మరిపెడ మున్సిపాలిటిలో మున్సిపాలిటి కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.రాజుకు ఉత్తమ మున్సిపాలిటి కమీషనర్‌గా మంగళవారం జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. గతకొంతకాలంగా మరిపెడ మున్సిపాలిటి అభివృద్ధికి విశేషమైన కృషిచేసినందుకు ఉత్తమ అవార్డు అందుకున్నాడు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## శాంతియుతంగా జీవించాలి



సీరోలు, ఆగస్టు15, ప్రభాతవార్త

పౌరులందరు శాంతియుతంగా జీవించి దేశ అభ్యున్నతికి పాటుపడాలని సీరోలు ఎస్సై రమాదేవి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయెధుల పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్దించిందని అలాంటి సమరయెధులను ప్రతి ఒక్కరు స్మరించవుకొని వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై నాగయ్య, కానిస్టేబుల్ సాగర్, యాకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న భూపాల్‌నాయక్

కురవి, ఆగస్టు15, ప్రభాతవార్త



మండలంలోని లింగ్యతండా(బి)కి చెందిన మాలోతు గణేష్ పరిస్థితుల ప్రభావం వల్ల సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కృషిపరివార్ అధినేత భూపాల్‌నాయక్ వెంటనే స్పందించి బాధితునికి మెరుగైన వైద్యసహాయ నిమిత్తం గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మాలోతు హరిలాల్ సమక్షంలో రూ.50వేల ఆర్థికసాయం అందజేశాడు. మానవత్వంతో స్పందించి ఆర్థికసాయం చేసిన భూపాల్‌నాయక్ బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కష్ట సమయంలో నేనున్నానంటూ ముందుకు వచ్చిన భూపాల్‌నాయక్‌ను నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.

## డెస్టినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



కురవి, ఆగస్టు15, ప్రభాతవార్త

మండలంలోని రాజోలు, హరిదాస్‌తండ, బాలుతండాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం డెస్టిని ఫౌండేషన్ నిర్వాహకుడు మాలోతు కిషన్‌లాల్ రాజ్‌పుత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది మహానుభావుల పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తద్వారా మనమందరం ఇంత సుఖశాంతులతో జీవించగలుగుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి దేశంపట్ల అంకితభావం, సమాజ అభివృద్ధికి పాటుపడినప్పుడే దేశం పురోగతి సాదిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు అరుణరాజ్‌పుత్, బానోత్ మోతీలాల్, సోనురాజ్‌పుత్, రమేష్, వాలంటీర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతకుటుంబానికి పరామర్శ

తొర్రూరు రూరల్, ఆగస్టు15, ప్రభాతవార్త

మండలంలోని అమ్మాపురం శివారు బొత్తలతండాకు చెందిన రాజ్‌కుమార్ మంగళవారం ఆత్మహత్య చేసుకొని మరణించాడు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి రాజ్‌కుమార్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తక్షణసాయంగా రూ.10వేల ఆర్థికసాయం అందించారు. రాజ్‌కుమార్ మరణం కుటుంబానికి తీరనిలోటని అన్నారు. రాజ్‌కుమార్ ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రూ.25లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

నెల్లికుదురు, ఆగష్టు 15, ప్రభాతవార్త

మండలంలోని వివిధ ప్రభుత్వ,ప్రవేట్ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం అయా శాఖల అధికారులు,అయా గ్రామాల సర్పంచ్‌లు,వివిద పార్టీల కార్యాలయాల్లో అయా పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. కాగ తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,పోలీస్‌స్టేషన్లో ఎస్సై క్రాంతి కిరణ్, ఎంఈఓ కార్యాలయంలో ఏంఈఓ గుగులోతు రామునాయక్,వెలుగు కార్యాలయంలో ఎపిఏం,మోడల్‌స్కూల్‌లో ప్రన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రకాష్, కెజిబివిలో ప్రిన్సిపాల్ సుమలత,నెల్లికుదురు గ్రామ పంచాయతీలో సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డిలతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామసర్పంచ్‌లు,వివిద ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో అయా శాఖల అధికారులు జాతీయ జెండాలను అవిష్కరించారు.అయా



కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు,అయా శాఖల సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట** : స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ వివేక్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి,పిఏసిఎస్‌లో చైర్మెన్ సంపెట రాము, పోలీస్‌స్టేషన్లో ఎస్సై సతీష్,స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ రజితారెడ్డి,వెలుగు కార్యాలయంలో ఏపిఎం వీరయ్య,మోడల్‌స్కూల్‌లో ప్రన్సిపాల్ అనంద్‌బాబు, కెజిబివిలో ప్రిన్సిపాల్ స్వప్నలతోపాటు అయా శాఖాల్లో అయా శాఖల అధికారులు,గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అయా శాఖల సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** : 77వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటైన మండలం ఇనుగుర్తిలోని వివిద ప్రభుత్వ,ప్రవేట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాగ తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్,గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ విజయలలిత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎచ్ఎం రాజేందర్‌లతోపాటు అయా గ్రామాల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిదులు,ప్రజలు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ప్రతిభ కనపర్చిన విద్యార్థికి సన్మానం

ఇనుగుర్తి,ఆగష్టు 15, ప్రభాతవార్త



విద్యార్థులు నూతన నైపుణ్యాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలని బిఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పాఠశాలలో 2022..23 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు శాలువాతో సన్మానించి రూ.2016 నగదు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 12 సంవత్సరాలుగా ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు నగతు అందచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం రాజేందర్, సర్పంచ్ రాంమూర్తి, హైస్కూల్ శాశ్వత ధాత వద్దిరాజు దేవేందర్, ఎంపిటీసి పింగిలి రజిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ప్రోత్సహాకం

నెల్లికుదురు, ఆగష్టు 15,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ పాఠశాలల్లో 2022...23 విద్యాసంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఆరుగురు విద్యార్థులకు 1964 నుండి 69 విద్యాసంవత్సరానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రోత్సహాక బహుమతులతోపాటు నగదును స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు గుండగాని సోమయ్య,అక్కెర మోహానచారీ,తవిసి ఉపేందర్,గడ్డల ఉప్పలయ్యలు మాట్లాడుతూ...ప్రతి యేట తమవంతు సహాయంగా 10వ తరగతిలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు అందచేస్తున్నామని,విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచి ప్రతిభను వెలితీయాలనేది తమ లక్ష్యం అన్నారు. కాగ ఆర్దిక సహాయం అందించి వారిలో సదానంద చారీ,అంజనేయులు, గుండగాని సోమయ్య, చంద రఘుపతితోపాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

తొర్రూరు రూరల్, ఆగష్టు 15, ప్రభాతవార్త

విద్యార్థులు చట్టాలపై అవగాహాణ కలిగి ఉండాలని తొర్రూరు సిఐ సత్యనారాయణ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాలికలు భద్రత..,చట్టాలు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహాణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తులు,పరిచయ వ్యక్తులు సామాజిక మాద్యమాల్లో మెసెజ్‌లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తె నిర్భయంగా డయల్ 100కు పోన్ చేయాలని సూచించారు.మానవ అక్రమ రవాణా,పిల్లలపై లైంగిక దాడులను నివారించడం,బాలికలకు రక్షణ కల్పించడమే పోలీస్‌శాఖ లక్ష్యమన్నారు. అనంతరం వివిద పోటీల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాద్యాయులు రేణుక, రజిని, జ్యోతి, జీనత్, మాధవి, సునిత, రూప, కరుణ, మేరీ,సౌమ్య,రుబీనా, పాతీమ,కోమాలు ప్రవలిక,ఉమ,స్వప్న, స్నేహలత, స్వరూప,సరిత,అనిత,చంద్రకళ,ఆస్మా,సమశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి పరిరక్షణ కోసం పాటుపడాలి

### ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు

కోల్‌బెల్ట్, ఆగష్టు15, ప్రభాతవార్త



ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న ఏకైక భారీ పరిశ్రమ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సంస్థ మనుగడ కోసం మనందరం పాటు పడాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆద్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు జాతీయ పతాకంను అవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా ఉత్తమ సేవలను అందించిన వివిధ డిపార్ట్‌మెంట్‌లకు సంబందించిన ఉద్యోగులు, అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు మాట్లాడారు. తెలంగాణ సీఎం కేసిఆర్ ఆదేశానుసారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ నేతృత్వంలో మన సింగరేణి డైరెక్టర్‌ల పర్యవేక్షణలో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ప్రతి ఏటా ఆశించిన మేరకు ఫలితాలను సాధించటం జరుగుతుందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల కోసం సీఎం కేసిఆర్ అనేక వరాలను ఇవ్వటం జరిగిందని భూపాలపల్లి ఏరియాలో కార్మికుల సౌకర్యం కోసం ఇప్పటికే పలు సదూపాయాలను కల్పించటం జరిగిందని అన్నారు. కార్మికులకు అవసరమైన క్వార్టర్స్‌ను సీఎం చొరవతో నిర్మించటం జరిగిందని అన్నారు. అంతే కాకుండా కార్మికుల కోసం ఇతర సదూపాయాలను కల్పించటం జరుగుతుందని వెల్లడించారు. మౌళిక సదూపాయల కల్పనతో పాటు ఇతర సౌకర్యాలను సీఎం సహకారంతో చేయటం జరుగుతుందని జీఎం వివరించారు.

**ఉత్తమ కార్మికులకు సన్మానం :** ఈ ఏడాది ఉత్తమ కార్మికులుగా ఎంపికైన కేటికే 1వ గనిలో హెడ్ ఓవర్‌మెన్ ఇజ్జగిరి వెంకటేశ్వర్లు, ఎస్‌డిఎల్ ఆపరేటర్ అజ్మీర శివలాల్, కేటికే 5లో ఎస్‌డిఎల్ ఆపరేటర్ సౌల్ల కుమారస్వామి, లైన్‌మెన్ కాపురబోయిన రమేష్, కేటికే 6లో సీనియర్ మైనింగ్ సర్దార్ మేరుగు లచ్చయ్య, కోల్‌కట్టర్ చీర్ల జగన్, కేటికే 8లో ఎస్‌డిఎల్ ఆపరేటర్ నూనే నరేష్, ఫిట్టర్ దోర్నాల శ్రీనివాస్, కేటికే ఓసీ 02లో కన్వేయర్ ఆపరేటర్ వైనాల శ్రీనివాస్, జనరల్ మజ్దూర్ ఎండి ఆహ్మద్, కేటికే ఓసీపీ 03లో సర్వేయర్ కావటి రమేష్, హెడ్ ఓవర్‌మెన్ గుండ శ్రీనివాస్‌లు ఉత్తమ కార్మికులుగా ఎంపిక కాగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటుజిఎం వెంకటయ్య, గ్రూప్ ఆఫ్ ఏజంట్ టి వెంకట్రామిరెడ్డి, ఎన్ వెంకటేశ్వర్‌రావు, సురేఖ, పర్సనల్ డిజిఎం అజ్మీర తుకారాం, డిజిఎం కవీంద్ర, ఏజిఎం జోతి, శివకేశవరావు, రాజు, క్రాంతికుమార్, శ్యాంప్రసాద్, సాదన్, సాయి, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు చెందిన నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకోగా, పలు రంగాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు.

## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులే కీలకం

నర్సింహులపేట, ఆగష్టు 15, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులే కీలకమని స్థానిక ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించినందున మండలంలోని గోల్‌బొడ్కా తండాలో విదులు నిర్వహిస్తున్న సుధాకర్ క్రిష్ణస్వామిని నన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి,తహాశీల్దార్ వివేక్,ఎస్సై సతీష్,సర్పంచ్ వేములు రజితరెడ్డి,ఎంపిఓ సోంమ్లా నాయక్, వైస్ చైర్మెన్ దేవేందర్,జిల్లా రైతు కమిటీ సభ్యులు తోట సురేష్,సత్తిరెడ్డి,రామిరెడ్డి,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 15:



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రెస్‌క్లబ్ కన్వీనర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సామంతుల శ్యామ్, సామల శ్రీనివాస్, క్యాతం సతీష్, జల్ది రమేష్, బెల్లం తిరుపతి, పావుశెట్టి శ్రీనివాస్, తడుక సుధాకర్, బండ మోహన్, కొంకుల సాంబయనయ, బెల్లం శ్రీనివాస్, ఎడ్ల సంతోష్, వద్లూరి సతీష్, నరేందర్, పాత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండలంలో 77వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకు న్నారు. ఈమేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు సంస లు, రాజకీయపార్టీల కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, ప్రతినిధులు, నాయ కులు జాతీయ జెండాలను ఎగురవేసారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పట్టణంలో జాతీయ పతాకాలతో, జాతీయ నాయకుల వేషధారణలతో పోటాపోటీగా నిర్వహించిన ర్యాలీలు అందరిని ఆకట్టుకున్నాయి. గూడూరు తహసీల్ కార్యాల యం వద్ద తహసిల్దార్ అశోక్‌కుమార్ పోలీసుల గౌరవ వందనం మధ్య జాతీయ పతాకాన్ని ఎగురవేయగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుజాత, పిఎసిఎస్ కార్యాలయంలో



చైర్మన్ చల్ల లింగారెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ రమేష్‌నాయక్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎఓ రాకేష్‌లు జాతీయజెండాలను ఎగురవేసారు.




## గంగారం వైద్యాధికారికి ప్రశంసాపత్రం



గంగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త

గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా విధు లు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రత్యూష జిల్లా ఉత్తమ వైద్యాధికారిణిగా అవార్డు అందుకున్నారు. స్వాతం త్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మం త్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా ప్రత్యూష ప్రశంసాపత్రం అందుకున్నారు.

## కారు ఢీకొని చిన్నారికి తీవ్రగాయాలు

గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో జాతీయ రహదారిపై ఓ ఢీకొట్టి అదే గ్రామానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన చింత నర్సయ్య కూతురు నందిని (4) రోడ్డుపై వెళుతుండగా నర్సంపేట వైపు నుండి కొత్తగూడెంకు వెళుతున్న కారు ఒకటి ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీ వ్రంగా గాయపడిన నందినిని వెంటనే వరంగల్‌కు ఆ తర్వాత హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా సంఘటనకు సంబంధించి బాధితుల నుండి మంగళవారం రాత్రి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు.

## పంచాయతి ఉద్యోగులకు బీమా సౌకర్యం

గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ వర్కర్లుగా పని చేస్తున్న సిబ్బందికి రూ.5లక్షల బీమా కవరేజ్ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు గూడూరు మండల పంచాయతి అధికారి చంద్రమోహన్ తెలిపారు. విధి నిర్వహణలో మృతి చెందిన పంచాయతి కార్మికులకు ఈ బీమా చెల్లింపు ఉంటుందని, ఇందు కొరకు అవసరమైన ప్రీమియంను సంబంధిత గ్రామపంచాయతీల నిధుల నుండి వెచ్చిస్తారని తెలిపారు. మండలంలోని 39 గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న ఎంపిడబ్లు ర్కల వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతి చెందిన పంచాయతి కార్మికుల కుటుంబాలకు అందిస్తున్న అంత్య క్రియల ఖర్చును రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈనెల 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపిఓ తెలిపారు.

## పాఠశాలకు ఫ్యాన్లు అందజేత

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న ఆదేశాల మేరకు నాగుర్ల యువసేనా నాయకులు వరికెల కిషన్‌రావు ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు అందజేశారు.గ్రామ సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యా యులుకు ఫ్యాన్లు అందజేయడం జరిగింది.

## ఘనంగా స్వాతంత్ర వేడుకలు

ప్రభాతవార్త కన్నాయిగూడెం

మండలంలోని స్థానిక తహశీల్దార్ సలీమ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పనిచంద్ర ఆధ్వర్యంలో ఎంపీపీ సమ్మక్క త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. అలాగే పోలీస్ కార్యాలయంలో యస్ ఐ సురేష్, స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ అభినవ్ పతా కాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో పనిచంద్ర, ఎంపీఓ రామకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ, ఇన్స్పెక్టర్ గణేష్, డాక్టర్ గిరి, సర్పంచులు పంచాయితీ కార్యాలయాల్లో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఏటూర్‌నాగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో పీవో అంకిత్ జాతీయ జెండా ఆవిష్కరించి ఆమరుల చిత్ర పటాపలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎండి అబ్జల్ పాషా, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిడీఓ కార్యాయలంలో ఎంపిపి అంతంటి విజయ నాగరాజు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట మట రఘు, బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధ్యక్షుడు గండెపల్లి సత్యం, టీడీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధ్యక్షులు ఎర్రమనేని రమణ, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అధ్యక్షుడు బచ్చు సతీష్, ములుగు జిల్లా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఏవో దామోదర స్వామి, డీడీ పోచం, ఎస్‌డిసి వెంకన్న, ఇఇ హేమలత, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఎస్ఓ రాజ్‌కుమార్, ఏసిఎంవో రవీందర్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం,

వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చేతుల మీదుగా ప్రసంశా పత్రాన్ని అందుకున్న ఉపాధ్యాయుడు



ఏటూర్‌నాగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి గ్రామంలో ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, వరదల సమయంలో కొండాయి ఆశ్రమ పాఠశాలలోని 40 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించిన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు పాయం మీనయ్యను హైదరాబాదులో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో సీఎం కేసీఆర్ అభినందించి ప్రసంశా పత్రాలను అందజేశారు.

## 77వ స్వాతంత్ర స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకం ఉద్యమించాలి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి

గోవిందరావుపేట ప్రభాతవార్త

గోవిందరావుపేట మండలం పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా సీనియర్ సిపిఎం నాయకులు అంబాల పోషలు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు పాలకులు హరిస్తున్నారని, దేశంలో మెజార్టీ మత రాజకీయాలు అమలు చేస్తూ రెచ్చ గొడుతూ, దేశాన్ని మత ప్రాతిపదిక మీద చీల్చే పద్ధతిని కొనసాగించి మెజార్టీ ధర్మం న్యాయమని ఈ దేశంలో మైనార్టీలు మెజార్టీ కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు, ముమ్మిడి ఉపేంద్ర చారి కారం రజిత, అంబాల మురళిరెడ్డి, మంచాల కవిత, రాజేశ్వరి సరిత తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న సీడీపీవో



గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ జిల్లాస్థాయి ఉత్తమ అధికారిణి అవార్డు అందుకున్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా సిడిపిఓ ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రాజెక్టు అధికారిణిగా ఏజెన్సీ మండలాల్లో తాను అందిస్తున్న సేవలకు గుర్తింపుగా డివిజన్ అధికారుల కోటాలో తనకు ప్రశంసాప త్రం అందజేయడం ఆనందంగా ఉందని నిలోఫర్‌అజ్మీ తెలిపారు. అవార్డు అందజేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎంపి కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఏజెన్సీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

గంగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలోని గంగారం మండలంలో మంగళవారం భారత స్వాత ంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సువర్ణపాక సరోజన, తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ దిలీప్, బిఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్స సారయ్య, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగురవేసారు.

## మంగపేట స్టేషన్ నుండి నలుగురు దొంగలు పరార్

అనుమానితులే అంటున్న ఎస్ఐ

మంగపేట ఆగస్టు15, ప్రభాతవార్త

మంగపేట మండలం కమలాపురంలో గత 5రోజుల క్రితం కాలనీ రోడ్డులో శ్రీశిరిడీ సాయిబాబా ఆలయంలో జరిగిన దొంగతనం కేసులో కమలాపురం గ్రామానికి చెందిన 4అనుమానితులను పట్టుకుని ధర్యాప్తులో బాగంగా విచారణ నిమిత్తం మంగపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారు. స్వాతంత్ర్య దినోత్సవాల ఏర్పాట్లలలో ఉండగా వారు మంగళవారం ఉదయం పోలీసుల కళ్ళుకప్పి స్టేషన్ నుండి పారిపోయారు. మంగపేట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న క్రమంలో స్టేషన్‌లో ఉన్న 4గురు నుమానితులను పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉండమని చెప్పగా వారు ఇదే అదనుగా భావించి చెప్పకుండా వెళ్ళి పోయారని ఎస్ఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆనలుగురు వ్యక్తులు పోలీస్ కస్టడీ నుండి పారిపోయినట్లు ప్రచారం జరుగుతుందని పోలీస్ స్టేషన్ నుండి వెళ్ళిన ఆనలుగు వ్యక్తులు అనుమానితులు మాత్రమేనని వారు పారిపోయిన విషయం కూడా వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగిందని. వారి తల్లిదండ్రులు అనుమానితులను హాజరు పరుస్తామని తల్లిదండ్రులు తెలిపారని స్టేషన్ నుండి వెళ్ళిన సదరు వ్యక్తులు అనుమానితులు మాత్రమే అని విచారణ చేస్తున్నామని దొంగతనం చేసినట్లు ఇంకా నిర్ధారణ కాలేదని కావున కేసు ధర్యాప్తు కొనసాగుతుందని నిజమైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని మంగపేట ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# అన్నివర్గాలకు సంక్షేమాలు అందుతున్నాయి..

### ఘనంగా పంద్రాగస్టు వేడుకలు..

### అవార్డులు అందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు..



ప్రభాతవార్త ఆగష్టు 15, జనగామ ప్రతినిధి: సమాజంలో ఏపేద వర్గాన్ని మరిచిపోకుండా ప్రతిఇంటికి, అన్నివర్గాల్లోనూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని జనగామ మినిస్టేడియంలో ఏర్పాటు చేసిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా పోలీసుల గౌరవవందనం స్వీకరించి, జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుహాసిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ సీతారంతోకలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. సంక్షేమాల పంపిణీలో తెలంగాణ రాష్ట్రం ముందస్తులో ఉందని అన్నారు. నూతనంగా ఏర్పాటైన జనగామ జిల్లాకు మెడికల్ కళశాలను ఏర్పాటు చేసుకొవడంతో పాటు ఇతరవిభాగాల్లో మెరుగైన ప్రగతిని సాధించడం సంతోషకరమని అన్నారు. అలాగే మరికొన్ని శాఖలలో పనులు పురోగతిలో ఉన్నాయని వాటిని త్వరలోనే పూర్తి చేపట్టి జనగామను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, టూరిజంలో మెరుగైన ప్రగతిని సాధించడం గమనర్హమన్నారు. అనంతరం పలుపాఠశాలల విద్యార్థులు, విద్యార్థినిలు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అలాగే వివిధశాఖల్లో ప్రతిభకనబర్చిన ఉత్తమ అధికారులు, సిబ్బందికి అవార్డులను అందించి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రారంభించారు. కార్యక్రమంలో జనగామ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రజిత, ఆర్డీవో మురళీకృష్ణతో పాటు జనగామ, నర్మెట్ట సీఐలు శ్రీనివాస్, నాగబాబు తదితరులు ఉన్నారు.

# భీమునిపాద జలపాతం వద్ద పెరిగిన సందర్శకుల రద్దీ



గూడూరు, ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం సెలవుదినం కావడంతో మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాద జలపాతం వద్ద సందర్శకుల రద్దీ పెరిగింది. వర్షాకాలం వచ్చిందంటే సాధారణంగా ప్రభుత్వ సెలవు దినాల్లో జలపాతం వద్దకు వివిధ ప్రాంతాల నుండి సందర్శకులు తరలివచ్చి సరదాగా గడిపి వెళుతుంటారు. అయితే మంగళవారం జాతీయజెండా పండుగ అయినప్పటికీ ఆరోజు మధ్యాహ్నం నుండి ఒక్కసారిగా సందర్శకుల తాకిడి పెరిగింది. పిల్లలు, యువకులు, పెద్దలు అనే తేడా లేకుండా జలపాతం కింద నీటిలో స్నానాలు చేసారు. అక్కడ ఉన్నంత సేపు నీటిలో ఎంజాయ్ చేసారు. కేరింతలు కొడుతూ సెల్ఫీలు దిగారు.

# కలెక్టర్ కార్యలయంలో ఘనంగా పంద్రాగస్టు



ప్రభాతవార్త, ఆగష్టు 15, జనగామ: 77వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలను పురస్కరించుకుని మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యలయంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకల్లో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈమేరకు జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన గౌరవవందనం స్వీకరించి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను కలెక్టర్ పంపిణీ చేసి మిఠాయిలను అందించారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని జిల్లా అధికారులు ఉన్నారు.

# స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ముందుకెళ్దాం

### తొమ్మిదేళ్ల పాలనలో దేశానికే గర్వకారణంగా తెలంగాణ

### విద్యహబ్‌గా మారిన మానుకోట గిరిజన జిల్లా

### 77వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి సత్యవతిరాథోడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు



మహబూబాబాద్, ఆగస్టు15, ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య సమరంలో అశువులు బాసిన అమరవీరుల పోరాట స్ఫూర్తిని, వారి త్యాగ నిరతిని స్మరిస్తూ ముందుకు సాగాలని, 76వసంతాలు పూర్తిచేసుకొని 77వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్వరాష్ట్రంలో సంక్షేమంతో దేశానికే గర్వకారణంగా నిలిచామని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో సంక్షేమ పథకాలతో అన్నిరంగాల ప్రజలను హక్కున చేర్చుకొని దేశానికే తలమానికంగా మారిందని, కళ్యాణలక్ష్మి పథకం, షాదీముబారక్ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచాయని, ధరణితో రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేశారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాల్లో ఉంటూ పోడుచేసుకుంటున్న ఆదివాసి గిరిజనులకు పొడుభూములకు హక్కుపత్రాలు కల్పిస్తూ తండాలను, గిరిజన గ్రామాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. గృహలక్ష్మి, డబుల్‌బెడ్‌రూంలతో జిల్లాలో 5571 ఇండ్ల నిర్మాణాలు చేపట్టగా 295కోట్లు మంజూరయ్యాయని అందులో 2222 ఇండ్లు పూర్తి అయ్యాయని, 1396ఇండ్లను లబ్ధిదారులకు చేకూర్చడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి పతకం కింద ఇప్పటి వరకు 30954మందికి రూ.27కోట్లు మంజూరు చేశామన్నారు. కేసీఆర్ కిట్‌లు, కంటివెలుగు పథకాల ద్వారా ఎంతో మందికి లబ్ధిచేకూరిందని, గిరిజన ప్రాంతమైన మానుకోట జిల్లాను విద్యా కుసుమాలకు మణిహారంగా తీర్చిదిద్దామని, కలలో కూడా ఊహించని మెడికల్ కళాశాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ఈ సంవత్సరం 5బ్రాంచ్‌లతో తరగతులు ప్రారంభించుకోవడం సుభసూచకం అన్నారు. అదేవిధంగా హార్టికల్చర్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసుకోబోతున్నామని అన్నారు. జిల్లాలో మొత్తం 895ప్రభుత్వ, స్థానికసంస్థల పాఠశాలలు ఉండగా మౌళిక వసతులు 316పాఠశాలల్లో పూర్తిచేసుకున్నామని అన్నారు. జిల్లాలోని 8461మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరుకాగా 7267మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. గురుకులాలు, కస్తూర్భాగాంధీ విద్యాలయాలు, షెడ్యూల్ కులాలకు 14గురుకులాలు, 13జూనియర్ కళాశాలలు, అదేవిధంగా షెడ్యూల్ తెగలకు 16గురుకులాలు ఉండగా, మహాత్మజ్యోతిరావుపూలే 6, మైనార్టీ సంక్షేమ కళాశాలలు ఆరింటితో జిల్లా విద్యారంగంలో అభివృద్ధిని సంతరించుకుంద న్నారు. వ్యవసాయ రంగం పురోగమిస్తూ దేశానికే



అన్నపూర్ణగా మారిందని రైతుబంధు పథకం ద్వారా 213781మంది రైతులకు 181068బ్యాంకు ఖాతాలలో 164.63కోట్లు జమ చేశామని తెలిపారు. రైతుభీమా ద్వారా 150కోట్లు జిల్లాలో అందించామని ఇప్పటివరకు పంటనష్టపోయిన రైతులకు సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతువేదికల ద్వారా రైతులకు ఉద్యానవన, పశుసంవర్ధక వాటిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ద్వారా గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనభర్చిన ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లాలోని కుటీర, ఇతర శాఖలకు సంబంధించిన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాలోతు కవిత, జిల్లాపరిషత్ చైర్మన్ కుమారి బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పి శరత్‌చంద్రపవార్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# బల్దియాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్

### పాల్గొన్న కమీషనర్, కార్పొరేటర్లు, అధికారులు

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ బల్దియాలో మంగళవారం 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమర వీరులకు మేయర్ నివాళులు అరిస్తూ ఆనాటి ఉద్యమకారులకు, ప్రముఖులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ జీడబ్ల్యుఎంసి ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, జన్ను శోభారాణి అనిల్ కుమార్, అరుణ విక్టర్, బస్వరాజు శిరీష, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, నల్ల స్వరూపారాణి, గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, పోశాల పద్మ స్వామి, రమాతేజస్వి, వేముల శ్రీనివాస్‌తో పాటు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రమకు దక్కిన ఫలితమే ఉత్తమ ఉద్యోగ పురస్కారం: కొమురం ప్రభాకర్



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: ఐటీడీఏ పరిధిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఐటీడీఏ పరిధిలోని 3 ఏజెన్సీ జిల్లాలు అయిన ములుగు, వరంగల్, మహబూబాబాద్‌లలో సుమారుగా 215 గ్రామపంచాయతీలలో దాదాపుగా 463 గ్రామసభలు నిర్వహించి పెసా చట్టాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి ఆదివాసీ గిరిజన ప్రజలకు అర్థం చేపించి పేసా చట్టం యొక్క ఆవశ్యకతను పెంపొందించి తద్వారా ప్రజలకు అవసరమైన విదంగా పేసా చట్ట ప్రకారం గ్రామ సభలు నిర్వహించుకొనే విధంగా కృషి చేసినందుకు గాను, శ్రమకు తగ్గ ఫలితంగా మంగళవారం ఐటీడీఏ ఏటూరునాగారం పీఓ అంకిత్ ఐఏఎస్ చేతుల మీదుగా ఈ ఉత్తమ ఉద్యోగ అవార్డ్ పురస్కారం పొందటం చాలా సంతోషంగా ఉందని మీడియా ముఖంగా తెలిపారు. పేసా చట్టం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఫారెస్టు శాఖ అధికారులు గ్రామాల చట్టు కందకాలు తీస్తున్న క్రమంలో అదేవిధంగా గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాల ద్వారా ఆదివాసీ గిరిజన ప్రజలకు ఆర్థిక ఆదాయాన్ని అందించడం కొరకు, అదేవిధంగా అటవీ హక్కుల చట్టాన్ని పరిరక్షణకు హక్కు పత్రాలు సాధించుకునుటకు పేసా చట్టం ద్వారా గ్రామ సభలు నిర్వహించి ఆదివాసీ ప్రజలకు న్యాయం జరిగేవిధంగా కృషి చేశారు. శ్రీ సమ్మక్క సారాలమ్మ మేడారం జాతర ప్రాంతంలో స్థానిక ప్రజల భూములు కోల్పోయే సమయంలో పేసా చట్టం ద్వారా గ్రామ సభ నిర్వహించి ఆ భూములు ప్రజలకు దక్కేవిధంగా పాటుపడుతూ నాటి కేంద్ర ప్రభుత్వం 1996 సంవత్సరంలో తీసుకువచ్చిన పేసా చట్టం గురించి ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వలన ఇన్నీ సంవత్సరాలుగా గిరిజన ప్రజలకు అన్యాయానికి గురౌతున్నా సమయంలో 2017 సంవత్సరంలో ఐటీడీఏ ఏటూరునాగారం ద్వారా పేసా జిల్లా కోఆర్డినేటర్ ఉద్యోగం పొందిన నాటినుండి నేటి వరకు పేసా చట్టం గురించి గిరిజన గుడాల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డిడి పోచం, ఏఓ రఘు, ఎస్ఓ రాజుకుమార్, ఐటీడీఏ మేనేజర్ శ్రీనివాస్, ఇఇ హేమలత మొదలగు ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## వరదలు కొట్టుకపోయి మృతి చెందిన కుటుంబాలకు విశ్రాంతి ఆచార్యుల చేయూత

–ఐటిడిఏ పిఓ చేతులమీదుగా కొండాయి బాధితులకు 45 వేల ఆర్థిక సహాయం,దుస్తుల కిట్ల పంపిణీ



ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో ఏడు కుటుంబాలలో 9 మంది మృతి చెందగా ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున వీటితోపాటు ఉచిత దుస్తులను మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్లారు. ఈ వితరణ కార్యక్రమం చేపట్టాలని ఇండియన్ రెడ్ క్రాస్ కొత్తపల్లిప్రసాదరావు విజ్ఞప్తి మేరకు కేయూ విశ్రాంత ఆచార్యులు ముందుకు వచ్చి సహకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ మెంబర్ కొత్తపల్లి ప్రసాదరావు ములుగుజిల్లా పాలకమండి మండలి సభ్యులు కోకిల సారయ్య, గోవర్ధన్‌లతో పాటు, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అసోసియేషన్ విశ్రాంతి ఆచార్యులు ప్రొఫెసర్ వి రవీందర్ జనరల్ సెక్రటరీ, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, వైస్ ప్రెసిడెంట్ కె సుధాకర్, కొండాయి సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రూ.10వేల విలువగల విద్య సామాగ్రి అందజేత



ప్రభాతవార్త కన్నాయిగూడెం

మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముప్పనపల్లి మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యిడా మల్లయ్య జెండా ఎగురవేశారు. అలాగే ముప్పనపల్లి గ్రామానికి చెందిన చిట్టెం శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.10వేలు మరియు పదివేల విలువైన పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్‌బుక్స్, 200మంది విద్యార్థులకు ఉచితంగా అందజేసారు. ఈ విద్యాసామాగ్రిని ముప్పనపల్లి సర్పంచ్ సిహెచ్ మౌనిక, ఉపసర్పంచ్ టీ రాంబాబు ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య గార్ల చేతుల మీదుగా అందచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మల్లయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా గొప్ప విషయం అని చెట్టెం శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెడ్ మాస్టర్ మాధవి, ఉపాధ్యాయులు రమేష్, నరేష్, సుధ, చంద్రయ్య, రవి, బాలరాజు, రమాదేవి, అలాగే గ్రామ పెద్దలు రియాజ్, వెంకటయ్య, తిరుమల గార్లు పాల్గొన్నారు

## ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



ప్రభాతవార్త కన్నాయిగూడెం

ద్వితీయ శ్రేణి ఏఎన్ఎం లు బుధవారం నుండి నిరవధిక సమ్మె చేపట్టుతున్నట్టు పిహెచ్ సి పరిధి రెండవ ఏ ఎన్ ఎం లు సంయుక్తంగా కన్నాయిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ అభినవ్, స్థానిక తహశీల్దార్ సాలిమ్ కు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం ఆ సంఘం అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జులై 26వ తేదీన విడుదల చేసిన మల్టీ పర్పస్, హెల్త్ వర్కర్స్ నోటిఫికేషన్ రద్దు చేసి తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పని చేస్తున్న రెండవ ఏ ఎన్ ఎం లను వెంటనే ఎలాంటి పరీక్షలు లేకుండా ప్రభుత్వం రెగ్యులర్ చెయ్యాలని ఆమె అన్నారు. అలాగే గత నెల 10,11 తేదీలలో నిర్వహించిన 48 గంటలు సమ్మె నిర్వహించి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లినప్పటికి తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. గత 18 సంవత్సరాలనుండి రెండవ ఏ ఎన్ ఏం లుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వీసు చేస్తున్న మాకు మా డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఏం కవిత, ఊర్మిళ, లక్ష్మి, సబితా, పుణ్యవతి, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ అవార్డును అందుకున్న తహసిల్దార్..బైరీ వీరస్వామి



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త

ములుగుజిల్లా ఏటూరు నాగారం మండలం తహసిల్దార్ భైరి వీరాస్వామికి ప్రభుత్వ వీప్ ప్రభాకర్ రావు చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డును అందుకోవడం జరిగింది. ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు కొండాయి, మల్యాల, దొడ్ల, ఎలిసెట్టి పెల్లి, అల్లంవారి గణపురం, ఎక్కల, భుటారం జంపన్న వాగు పొంగి ప్రవహించడంతో ప్రజలను ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలాగే దాతలు నిత్యవసర సరుకులు ఇస్తా అని ముందుకు వచ్చినప్పుడు వారికి అన్ని విధాలుగా సహకరంచి ప్రతి ఒక్క బాధితులకు అందేలా, అంతేకాకుండా నిరంతరం వారి బాగోగులు చూసుకొని బాధితులకు అండగా నిలిచినందుకు ఉత్తమ సేవ అవార్డును ఏటూరు నాగారం ఎమ్మార్వో వీరస్వామి అందించడం జరిగింది.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త

పరకాల మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటరత్నం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి తక్కలపల్లి స్వర్ణలత, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ నాగయ్య, లింగమూర్తి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, ప్రిన్సిపాల్ సివిల్ కోర్టులో జడ్జిలు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పార్టీల మండల పట్టణ శాఖ అధ్యక్షులు ఆయా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్లఉ, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

### క్యాంపు కార్యాలయంలో....

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎంతో మంది గొప్ప మహనీయులు తమ ప్రాణాలను అర్పించారు. అని గుర్తు చేసుకున్నారు. దేశంలోని భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా భారత్ నిలుస్తుందని వారు తెలిపారు. భారతదేశంలో నివసిస్తున్న అన్ని మతాల వారు ఎలాంటి బేదభావం లేకుండా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో....

పరకాల పట్టణంలోని బస్టాండు కూడలిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షుడు బొచ్చు అనంత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో అనేక మంది అమరులైనప్పటికీ నేడు అనుభవిస్తున్న అగ్రకులాల రాజ్యమైందన్నారు. కార్యక్రమంలో ఎమార్పీఎస్ నాయకులు బొచ్చు జితేందర్, ఒంటేరు సదానందం, బొచ్చు సాగర్, ఇంటేరు చందర్, బొచ్చు రమేష్, బొచ్చు రవి, గడ్డం రవి, మండల యువ నాయకులు, కొయ్యడ శ్రీనివాస్, సుమన్, నవీన్, శ్రీకాంత్, నలుబోలు కృష్ణయ్య, వసంత శంకర్, బొచ్చు రాజేష్, సాంబయ్య, బొచ్చు బాబు, ఒంటేరు లక్ష్మయ్య, రాహుల్, సాగర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసిలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, గ్రంథలయ డైరెక్టర్ రంగు రజిత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగుకుమార్, వార్డు సభ్యులు చింతపట్ల కవిత, నీరటి బుచ్చమ్మ, అక్కల రేణుక, చిదురు రజిత బొట్ల పద్మ బొట్ల గౌరమ్మ, కటెం ఏకాంతం, నాగుల బాబు, నూనె యాకంతం, చిన్నపెల్లికుమార్, పంచాయతీ కార్యదర్శి రగు, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, బిఆర్ఎస్ మహిళల అద్యక్షురాలు బరిగెల విజయ, గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకన్న, గ్రామ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, మైనార్టీ అధ్యక్షులు యాకుబ్, నీటి సదానందం తదితరులు పాల్గొన్నారు.